Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్


యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 217 | హైదరాబాద్ | మంగళవారం 30 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## నేడు రైతు భరోసా

# నిధుల విడుదల

### తొలుత 2 ఎకరాల వరకు ఉన్న రైతులకే

### 41.37లక్షల మంది ఖాతాల్లోకి 2482కోట్లు

- నిధుల విడుదలను ప్రారంభించనున్న సీఎం
- దశల వారీగా 73.32లక్షల మందికి 'భరోసా'
- 9 వేల కోట్లు సమకూర్చుకునే పనిలో సర్కారు
- ఖమ్మం జిల్లాలో రైతు ఆశీర్వాద సభ రద్దు
- హైదరాబాద్ శిల్పకళా వేదికలో నిధుల విడుదల

హైదరాబాద్/ఖమ్మం/చింతకాని, జూన్ 29 (ప్రజాతీర్పు): వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతుభరోసా నిధులు మంగళవారం విడుదల కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 73.32 లక్షల మంది రైతుల (పట్టాదారులు)కు దశలవారీగా నగదు బదిలీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. తొలివిడతలో రెండెకరాల వరకు ఉన్న 41.37 లక్షల మంది రైతులకు రూ.2,482 కోట్లు విడుదల చేయనుంది. తర్వాత వారం, పది రోజుల్లోపు మిగిలిన రైతులకూ భరోసా విడుదల చేసేందుకు నిధులు సమకూర్చనుంది. రైతు భరోసా నగదు బదిలీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం 4 గంటలకు లాంఛనంగా ప్రారంభించనున్నారు. వాస్తవానికి ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించి, రైతు భరోసా నిధులు విడుదల చేయాలని

- మిగతా 2వ పేజీలో



## అమెరికా-ఇరాన్ యుద్ధానికి బ్రేక్

### ఖతార్ మధ్యవర్తిత్వంతో తగ్గిన ఇరుదేశాలు

### దోహాలో నేడు శాంతి చర్చలు

### హార్మూజ్ జలసంధిపైనే ప్రధానంగా చర్చ?

దోహా, జూన్ 29 : ఖతార్ మధ్యవర్తిత్వం తో అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలకు తాజాగా తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇరు దేశాలు పరస్పరం సైనిక దాడులను నిలిపివేసేందుకు అంగీకరించాయి. ఖతార్ రాజధాని దోహాలో మంగళవారం జరిగే శాంతి చర్చల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నాయి. హార్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకల అంశాన్ని పరిష్కరించడమే ఈ చర్చల ముఖ్య ఉద్దేశమని తెలుస్తున్నది. స్విట్జర్లాండ్‌లో రెండు దేశాల మధ్య శాంతి ఒప్పంద చర్చలు జరిగిన కొద్ది రోజులకే మళ్లీ, మొన్నటివరకు అమెరికా, ఇరాన్ తలపడ్డాయి. పరస్పర దాడుల్లో ఇరు దేశాలు నష్టపోయాయి. ఇరాన్‌లోని కీలక స్థావరాలను టార్గెట్ చేసుకుని అమెరికా మిస్సైల్స్ ప్రయోగించింది. అమెరికా అధ్యక్షుడు డొనా ల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా ఇరా న్ యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఆరోపించారు. అందుకే క్షిపణి, డ్రో న్, రాడార్ కేంద్రాలపై దాడులు చేసినట్లు

- మిగతా 2వ పేజీలో



## 'సర్'పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేం

### ఉర్దూ మాట్లాడేవారు 20 శాతానికి పైగా ఉంటే.. అక్కడ ఉర్దూ ఫారాల పంపిణీని పరిశీలించండి: హైకోర్టు

హైదరాబాద్: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్)-2026 కోసం ఎన్నికల కమిషన్ (ఈసీ) హైదరాబాద్ మినహా ఫారాలను తెలుగులోనే ముద్రించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లో మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకరించింది. అయితే, ఉర్దూ మాట్లాడే జనాభా 20 శాతానికి పైగా ఉన్న ప్రాంతాల్లో ఆ భాషలో ఫారాలు అందించే విషయాన్ని పరిశీలించా లని ఈసీని ఆదేశించింది. పశ్చిమ బెంగాల్, రాజస్తాన్, బిహార్ వంటి రాష్ట్రాల్లో సర్ ఫారాలు ఏఏ భాషల్లో ముద్రించారో

- మిగతా 2వ పేజీలో



## అఫ్గాన్ సరిహద్దుల వెంట దాడులు

### 29 మంది మిలిటెంట్లు హతమయ్యారన్న పాక్

### నిరసనలు తెలుపుకున్న ఇరు దేశాలు

ఇస్లామాబాద్: అఫ్గానిస్తాన్ సరిహద్దుల వెంబడి జరిపిన దాడుల్లో కనీసం 29 మంది మిలిటెంట్లు హతమయ్యారని పాకిస్తాన్ ప్రకటించింది. శనివారం కరాచీలోని పారామిలటరీ రేంజర్స్ ప్రధాన కార్యాలయంపై మిలిటెంట్లు జరిపిన దాడికి ఇది ప్రతిస్పందన అని సమాచార శాఖ మంత్రి అత్తా తరార్ చెప్పారు. నిఘా వర్గాలందించిన పక్కా సమాచారం మేరకు ఖైబర్ ప్రావిన్స్‌లోని బజౌర్ జిల్లా పరిధిలోని జమాత్ ఉల్ అహ్రార్, ఫిత్నా అల్ ఖ్వారిజ్‌లకు చెందిన మూడు స్థావరాలపై ఈ వైమానిక దాడులు జరిగాయన్నారు. పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని ధ్వంసం చేసినట్లు చెప్పారు. కరాచీలోని పాక్ రేంజర్స్ హెడ్డాఫీసుపై దాడికి తమదే బాధ్యతంటూ నిషేధిత జమాతుల్ అహ్రార్ ప్రకటించుకుంది. 2,600 కిలోమీటర్ల పొడవైన అఫ్గాన్ సరిహద్దుల్లోని తాలిబన్ ఉగ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా పాకిస్తాన్ ఫిబ్రవరిలో ఆపరేషన్ ఘజబ్ లిల్ హక్ పేరుతో కనీసం 53 ప్రాంతాల్లో భారీగా దాడులు చేపట్టింది. సరిహద్దులకు సమీపంలోని తమ

- మిగతా 2వ పేజీలో





## బీజేపీ గెలుపు ఖాయం

- రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్
- బీజేపీతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి
- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- తెలంగాణ ఏర్పాటులో బీజేపీ సహకారం
- రాహుల్ గాంధీ పార్ట్ టైమ్ పొలిటీషియన్
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్
- వరంగల్, భువనగిరిలో పర్యటన

హనుమకొండ, జూన్ 29 : తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో, -రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంటేనే రాష్ట్ర భవిష్యత్తు మరింత వేగంగా మారుతుందని పేర్కొన్నారు. సోమవారం వరంగల్, భువనగిరి పర్యటనలో ఆయన మాట్లాడారు. నేడు తెలంగాణ రాష్ట్రంగా ఉందటే సర్దార్ వల్లభాయి పటేల్ కృషి ఉన్నదని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ఎటువంటి లాభపేక్ష లేకుండా బీజేపీ సహకరించిందని, తాము ప్రతిపక్షంలో ఉంటే ప్రజల కోసం పోరాడుతామని, అధికారంలో ఉంటే ప్రజల కోసం పనిచేస్తామని చెప్పారు. ప్రతి ఇంటికి

- మిగతా 2వ పేజీలో



## ఢిల్లీలో పెట్రోల్ ద్విచక్ర వాహనాలకు చెక్!

- 2028 ఏప్రిల్ నుంచి రిజిస్ట్రేషన్లు బంద్
- రూ.30 లక్షల్లోపు ఈవీ కార్లకు ఏ పన్నుల్లేవ్
- ఈవీల కొనుగోలుదారులకు భారీ సబ్సిడీలు
- కొత్త ఈవీ పాలసీకి క్యాబినెట్ ఆమోదం

-2లో



## మిడ్జిల్ టూ..

# తెలంగాణ సీఎం

### ప్రజా ప్రతినిధిగా రేవంత్ రెడ్డి 20 ఏళ్ల ప్రస్థానం

హైదరాబాద్, జూన్ 29: వెయ్యి మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే మొదలవుతుంది! సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం కూడా సరిగ్గా ఇలాగే ప్రారంభమైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ జడ్పీటీసీ సభ్యుడిగా ఆయన వేసిన తొలి అడుగు.. నేడు ఆయనను రాష్ట్ర అత్యున్నత పీఠంపై కూర్చోబెట్టింది. ప్రజాప్రతినిధిగా ఆయన ప్రస్థానం ప్రారంభమై

- మిగతా 2వ పేజీలో



## విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కష్టాలు

### రాష్ట్రంలో 2 యూనిట్లను మూసివేసిన జెన్‌కో.. యాదాద్రి, కేటీపీపీలలో ఒక్కో యూనిట్..

- రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఉత్పత్తి నిలిపివేత
- చెల్లింపులు సరిగా చేయకపోవడంతో జెన్‌కోకు బొగ్గు సరఫరా తగ్గించిన సింగరేణి
- అప్రాధాన్య జాబితాలో చేరుస్తూ నిర్ణయం.. థర్మల్ కేంద్రాల్లో భారీగా తగ్గిన బొగ్గు నిల్వలు

## అమెరికా–ఇరాన్ యుద్ధానికి బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

సమర్థించుకున్నారు. కువైట్, బహ్రాయిన్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణుల దాడి చేసింది. ఖతార్ మధ్యవర్తిత్వంతో యు ద్ధానికి బ్రేక్ పడింది. మరోవైపు ఈ వారం లో ఇరు దేశాల్లో భారీ కార్యక్రమాలు జరగనున్నాయి. జూలైన 4న అమెరికా తన 250 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్నది. అధ్యక్షుడు ట్రంప్ నేషనల్ మాల్ లో ప్రసంగించనున్నారు. ఇటు ఇరాన్ తన సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ అంత్యక్రియలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నది. జూలై 3 5 వరకు జరిగే ఈ అంత్యక్రియల్లో సుమారు 3.5 కోట్ల మంది పాల్గొనే అవకాశం ఉందని అంచనా.

## అఫ్గాన్ సరిహద్దుల వెంట దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఖైబర్, బలూచిస్తాన్ ప్రావిన్స్‌లలో అఫ్గాన్‌లోని తాలిబన్లు ఉగ్రదాడులను ప్రేరేపిస్తున్నారని పాక్ ఆరోపిస్తోంది. తాజాగా పాకిస్తాన్ చేపట్టిన దాడులను అఫ్గానిస్తాన్ ఖండించింది. తమ కునార్, పక్టియా, పక్టికా ప్రావిన్స్‌లపై దాడులకు దిగడాన్ని గగనతల అతిక్రమణ, సార్వభౌమత్వానికి భంగకరమంటూ పాక్ దౌత్యాధికారికి సమన్లు జారీ చేసింది. పాకిస్తాన్ కూడా కరాచీలోని రేంజర్స్ ప్రధాన కార్యాలయంపై దాడికి అఫ్గాన్ మిలిటెంట్లే కారణమంటూ ఆ దేశ దౌత్యాధికారికి సమన్లు పంపించింది.

## ఢిల్లీలో పెట్రోల్ ద్విచక్ర వాహనాలకు చెక్!

- 2028 ఏప్రిల్ నుంచి రిజిస్ట్రేషన్లు బంద్
- రూ.30 లక్షల్లోపు ఈవీ కార్లకు ఏ పన్నుల్లేవ్
- ఈవీల కొనుగోలుదారులకు భారీ సబ్సిడీలు
- కొత్త ఈవీ పాలసీకి క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 29: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు ముఖ్యమంత్రి రేఖా గుప్తా నేతృత్వంలోని సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. 2030 నాటికి ఢిల్లీని పూర్తి స్థాయి ఈవీ నగరంగా మార్చడమే లక్ష్యంగా కొత్త ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) పాలసీ 2.0కి క్యాబినెట్ సోమవారం ఆమోదముద్ర వేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం తర్వాత జూలై 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ కొత్త పాలసీ.. 2030 మార్చి 31 వరకు అమల్లో ఉండనుంది. ఈ పాలసీ మేరకు.. 2028 ఏప్రిల్ 1 నుంచి కొత్త పెట్రోల్ ద్విచక్ర వాహనాల (బైక్‌లు, స్కూటర్లు) రిజిస్ట్రేషన్ల ను పూర్తిగా నిలిపేయనున్నారు. అంతకుముందే 2027 జనవరి 1 నుంచి పెట్రోల్/సీఎన్‌జీ త్రీ వీలర్ల (ఆటో రిక్షా) రిజిస్ట్రేషన్లు నిలిచిపోనున్నాయి. అంటే ఈ నిర్దేశిత తేదీల తర్వా త కేవలం ఈవీ ద్విచక్ర, త్రిచక్ర వాహనాలను మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తారు. అయితే ఇప్పటికే ఉన్న పాత పెట్రోల్ వాహనాలను వాడుకోవచ్చు. ఇక రూ.30 లక్షల్లోపు ఎక్స్ షో రూమ్ ధర కలిగిన ఎలక్ట్రిక్ కార్లకు 100శాతం రహదారి పన్ను, రిజిస్ట్రేషన్ పన్నుల నుంచి పూర్తి మినహాయింపునిచ్చారు. అంతకుముందు ముసాయిదా బిల్లులో పేర్కొన్న మేరకు హైబ్రిడ్ కార్లకు ప్రతిపాదించిన 50శాతం రాయితీని ఎత్తేశారు. కొత్త పాలసీలో ఈవీ కొనుగోలుదారులకు భారీ సబ్సిడీలను ప్రకటించారు. ఈవీ ద్విచక్ర వాహనాల కొనుగోలుదారులకు మొదటి సంవత్సరం 30 వేలు, రెండో ఏడాది 20 వేలు, మూడో ఏడాదిలో రూ.10 వేల వరకు సబ్సిడీ ఇవ్వనున్నారు. అలాగే త్రిచక్ర వాహనాల కొనుగోలుదారులకు తొలి ఏడాది 50 వేలు, రెండో ఏడాది 40 వేలు, మూడో ఏడాదిలో 30 వేల వరకు రాయితీ ఉంటుంది. కొత్తగా కొనుగోలు చేసే లైట్ కమర్షియల్ ఈ–ట్రక్కులకు గరిష్ఠంగా రూ.లక్ష వరకు సబ్సిడీ అందనుంది. బీఎస్–4 లేదా అంతకంటే పాత కా ర్లను తుక్కుగా మార్చి.. ఎలక్ట్రిక్ వాహనాలకు మారే వారికి రూ.లక్ష స్క్రాపేజ్ ప్రోత్సాహకం కూడా లభించనుంది.

### రూ.15 వేల కోట్ల కేటాయింపు..

వచ్చే నాలుగేళ్లలో ఈ సరికొత్త ఈవీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఢిల్లీ సర్కారు రూ.15 వేల కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. ఇందులో రూ.7 వేల కోట్లను ఈవీల కొనుగోలుదారులకు సబ్సిడీలుగా ఇవ్వనుంది. మిగిలిన రూ.8 వేల కోట్లతో ఢిల్లీ వ్యాప్తంగా దాదాపు 30 వేల కొత్త ఈవీ చార్జింగ్ పాయింట్లతో పాటు మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేయనున్నారు.

## మిడ్జిల్ టూ.. తెలంగాణ సీఎం

(మొదటి పేజీ తరువాయి)

ఈ జూలై 4 నాటికి సరిగ్గా 20 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈ చరిత్రాత్మక మైలురాయిని పురస్కరించుకుని, జూలై 4న సీఎం రేవంత్ రెడ్డి మిడ్జిల్‌లో పర్యటించనున్నారు. తన రాజకీయ జన్మభూమి అయిన మిడ్జిల్ ప్రజల సమక్షంలోనే ప్రజాప్రతినిధిగా 20వ పుట్టిన రోజును జరుపుకోవాలని సీఎం నిర్ణయించారు. అప్పట్లో తన గెలుపునకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ జరిగే బహిరంగ సభలోనూ పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజాప్రతినిధి నుంచి సీఎం పీఠం దాకా సాగిన తన ప్రస్థానానికి పునాదిగా నిలిచిన మిడ్జిల్ ప్రజలకు వరాలూ ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

### మిడ్జిల్ జడ్పీటీసీగా తొలి విజయం!

విద్యార్థి దశలో ఏబీవీపీలో పనిచేసినా, ప్రత్యక్ష రాజకీయాల్లో రేవంత్ రెడ్డి తొలి అడుగు స్వతంత్రంగానే పడింది. ఉమ్మడి రాష్ట్రంలో 2006 పరిషత్ ఎన్నికల్లో మిడ్జిల్ జడ్పీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి, జూలై 4న విజయం సాధించారు. మరుసటి ఏడాదే (2007) మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ స్వతంత్ర అభ్యర్థిగానే గెలిచి, శాసనమండలిలో అడుగు పెట్టారు. అనంతరం టీడీపీలో చేరిన రేవంత్‌రెడ్డి.. తన వాగ్దాటితో అనతి కాలంలోనే ఆ పార్టీలో కీలక నేతగా ఎదిగారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అయితే తెలంగాణ శాసనభలో టీడీపీఎల్పీ.. బీఆర్‌ఎ?సఎల్పీలో విలీనం కావడం, ఆ పార్టీ మనుగడా ప్రశ్నార్థకం కావడంతో తన లక్ష్య సాధన కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే టీడీపీపై తనకున్న గౌరవాన్ని ప్రకటిస్తూనే.. తాను ఎందుకు కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వస్తుందో టీడీపీ అధినేత చంద్రబాబుకు సుదీర్ఘ లేఖ రాశారు. తద్వారా టీడీపీ మద్దతు దారుల్లో తన పట్ల ఉన్న అభిమానాన్ని పదిలపరుచుకోగలిగారు. తదనంతర కాలంలో తనదైన వాగ్ధాటి, అధికార పార్టీపై రాజీలేని పోరాటంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని జనాకర్షక నేతగా ఎదిగారు. ప్రజల్లో రేవంత్‌రెడ్డికి వస్తున్న స్పందనను గ్రహించిన అధిష్ఠానం.. 2018 ఎన్నికలకు ముందు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది. అయితే 2018 ఎన్నికల్లో అప్పటి అధికార బీఆర్‌ఎస్ పార్టీ కొడంగల్ పైన ప్రత్యేక దృష్టి సారించడం, ఇతర పరిణామాల నేపథ్యంలో ఆ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓటమిపాలయ్యారు. ప్రజాప్రతినిధిగా రేవంత్‌రెడ్డి ప్రస్తానంలో ఈ ఓటమి ఒక రకంగా స్పీడ్ బ్రేకర్‌గానే భావించవచ్చని రాజకీయ వర్గాలు విశ్లేషించాయి. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి స్థానం నుంచి రేవంత్‌రెడ్డిని అధిష్ఠానం బరిలోకి దింపింది. దీన్ని సద్వినియోగం చేసుకున్న రేవంత్‌రెడ్డి.. ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఏకైక ప్రజాకర్షక నేతగా ఉన్న రేవంత్‌రెడ్డిని 2021 జూలై 7న టీపీసీసీ అధ్యక్షుడిగా అధిష్ఠానం నియమించింది. టీపీసీసీ చీఫ్‌గా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు అందుకున్న రేవంత్‌రెడ్డి.. 2023 ఎన్నికల్లో పార్టీని విజయతీరానికి చేర్చారు. 2023 డిసెంబర్ 7న తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ముఖ్యమంత్రి పీఠం వరకూ సాగిన రేవంత్‌రెడ్డి ప్రస్థానంలో మిడ్జిల్ జడ్పీటీసీ అభ్యర్థిగా ఆయన సాధించిన తొలి విజయం ప్రత్యేకమనే చెప్పవచ్చు. ఆ ప్రత్యేకతను మరోమారు గుర్తు చేసుకునేందుకే.. సీఎం రేవంత్‌రెడ్డి జూలై 4న మిడ్జిల్ పర్యటన పెట్టుకున్నట్లు చెబుతున్నారు.

# ‘సర్’పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)

వివరాలివ్వాలన్నారు. అలాగే పిటిషనర్ అభ్యంతరాలపై ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలంటూ విచారణను వారంపాటు వాయిదా వేశారు. ఎస్ఐఆర్ ఫారాలను కేవలం తెలుగు భాషలో మాత్రమే ముద్రించి పంపిణీ చేయడం రాజ్యాంగ విరుద్ధమంటూ కరీంనగర్‌కు చెందిన ఎంఏ ముజీబ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల ఓటర్ల నమోదు నియమావళి రూల్ 4కు ఈసీ తీరు వ్యతిరేకం.. వివక్షపూరితమని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం విచారణ చేపట్టారు.

### రాజకీయ పార్టీలన్నీ సమ్మతించాయి..

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది రఘునాథ్ వాదనలు వినిపిస్తూ.. ‘బీఎల్‌వోలకు ఏ భాష వచ్చో.. ఏ భాష రాదో.. తెలియదు. మైనారిటీలను తొలగించాలనే



ఉద్దేశంతోనే తెలుగు, ఆంగ్ల భాషల్లో మాత్రమే దరఖాస్తు ముద్రించారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉంది. ఆంగ్లంలో ఉన్న ఫారాలను కూడా హైదరాబాద్ వరకే ఇచ్చారు. తెలిసిన భాషలో పత్రం కోరడం రాజ్యాంగ హక్కు. హైదరాబాద్‌లో ఉర్దూ వచ్చిన వారెక్కువ. తెలుగు రాని వారి కోసం ఉర్దూలో ముద్రించాల్సిన అవసరం ఉంది’అని చెప్పారు. ఈసీ తరఫున అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ.. ‘బీఎల్‌వోల వద్ద తెలుగు ఫారాలతోపాటు ఆంగ్లం, ఉర్దూ డమ్మీ ఫారాలుంటాయి. ఎవరికైనా తెలుగు తెలియకుంటే ఇతర భాషలోనివి చూపించి.. తెలుగు ఫారమ్‌లో నింపుతారు. ఈ నెల 17న జరిగిన భేటీలో రాజకీయ పార్టీలన్నీ దీనికి ఏకగ్రీవంగా సమ్మతించాయి. తెలంగాణలో అన్ని రాష్ట్రాల వారున్నారు.. దేశంలోని అన్ని భాషల్లో సర్ ఫారాలు ప్రింట్ చేయాలనడం సరికాదు. ఇప్పటికే ప్రింటింగ్ ముగిసింది. బీఎల్‌వోలు పత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఒకే ఫారమ్‌లో రెండు, మూడు భాషలిస్తే ప్రజలు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉంది. ఫారమ్ ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంది’అని చెప్పారు.

# బీజేపీ గెలుపు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీని తీసుకెళ్లడమే ప్రధాన కర్తవ్యం అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. తెలంగాణలో ప్రజల ఉత్సాహం చూస్తుంటే 2028లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని జోస్యం చెప్పారు. రాహుల్‌గాంధీ పార్ట్ టైమ్ పొలిటీషన్ అని, బీజేపీ ప్రతి కార్యకర్త ఫుల్ టైమ్ పొలిటీషన్ అని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో అరాచక పాలన సాగిందని, కేవలం కుటుంబం కోసమే పనిచేశారని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు హామీలు ఇవ్వడం, మర్చిపోవడం నినాదంగా మారిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి ఏటీఎంగా మారిందని ఆరోపించారు. మాజీ ప్రధాని పీవీకి కూడా కాంగ్రెస్ అవమానించిందని, బీజేపీ భారతరత్న ఇచ్చి గౌరవించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు బీజేపీ శ్రేణులు వివరించాలని, హామీల అమలుకు పోరాటం చేయాలని సూచించారు. గత బీఆర్‌ఎస్ తప్పులనే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్నదని, కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే అవినీతి ఉన్నదని విమర్శించారు. మత ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, దాన్ని బీజేపీ ఒప్పుకోదని స్పష్టం చేశారు. కాగా కరోనా టైంలో 80 కోట్ల మందిని రక్షించిన ఘనత ప్రధానమంత్రి మోదీదన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీతో స్థానికులకు ఉద్యోగవకాశాలు వస్తున్నాయని నితిన్ నబిన్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కమలం జెండా ఎగరాలని, 2028లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సెమీఫైనల్స్ అన్నారు. వికసిత్ వరంగల్, వికసిత్ తెలంగాణ బీజేపీ నినాదం అని చెప్పారు.

### కాంగ్రెస్ హామీలపై నిలదీయండి: కేంద్ర మంత్రి బండి సంజయ్

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి నిలదీయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం హైదరాబాద్ తరువాత అత్యధికంగా నిధులిచ్చింది వరంగల్ కార్పొరేషన్ కేనని చెప్పారు. స్మార్ట్ సిటీ నిధులన్నీ నాటి బీఆర్‌ఎస్ నేతలు స్వాహ చేశారన్నారు. అందుకే చినుకు పడితే వరంగల్ మునిగిపోయే దుస్థితి ఏర్పడిందన్నారు. ఈసారి వరంగల్ కార్పొరేషన్ లో మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని చెప్పారు. ‘రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి మంచి వాతావరణం ఉంది. ఈసారి ఎప్పుడు ఎన్నికలొచ్చినా తెలంగాణ గడ్డమీద ఎగిరేది కాషాయ జెండానే’ అని ధీమా వ్యక్తం చేశారు.

### వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుస్తాం: రాంచందర్‌రావు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ.. రానున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ నగరానికి వెయ్యి కోట్లకు పైగా నిధులు ఇచ్చి అభివృద్ధి చేసిందని చెప్పారు. ఒక్క వర్షం పడితే హైదరాబాద్ మునిగినట్టే వరంగల్ మునుగుతుందని, వరంగల్ ప్రజల అభివృద్ధి కోసం మున్సిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకోవాలన్నారు. వరంగల్‌లో బీజేపీ గెలిస్తే కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పారు.

### వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

వరంగల్‌పై ప్రధాని మోదీకి అత్యంత అభిమానం ఉన్నదని, హైదరాబాద్ తర్వాత అంతలా అభివృద్ధి చెందినది వరంగల్లే అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. వరంగల్‌ను గత 13 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం 17వేల కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తుందని చెప్పారు. 2014 ముందు కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలు, తెలంగాణ వచ్చిన తర్వాత పది సంవత్సరాలు బీఆర్‌ఎస్ పార్టీ, ఈ రెండున్నర సంవత్సరాలుగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి వరంగల్ అభివృద్ధి కోసం ఏం చేశారని విమర్శించారు. వరంగల్ అభివృద్ధిపై వరంగల్ చౌరస్తాలో అమరవీరుల స్థూపం వద్ద చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నరేంద్ర మోడీ ఏదైనా హామీ ఇస్తే ఖచ్చితంగా అమలు చేస్తారని, ఆరు గ్యారంటీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచే సంస్కృతి కాదన్నారు. వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్లో అభివృద్ధి, మహబూబాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, వరంగల్ కు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, పీఎం మిత్ర టెక్స్‌టైల్స్ పార్క్, కాజీపేట బల్లర్ష థర్డ్ లైన్, కాజీపేట విజయవాడ మూడో రైల్వే ప్రాజెక్టు, దక్ష భారతదేశంలో ఏకైక రైల్ ఫ్యాక్టరీ, జనవరి లోపు రైలు కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం జరుగుతుందన్నారు. ఎయిర్‌పోర్టు పనులను వచ్చే నెలలో ప్రారంభిస్తామన్నారు. వరంగల్ నుంచి కరీంనగర్ కరీంనగర్ నుంచి హైదరాబాద్ హైవే లను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. 1200 రూపాయల కోట్లతో జాతీయ రహదారులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. హనుమకొండ వరంగల్ లకు కలిపి 100 ఎలక్ట్రికల్ బస్సులను అందిస్తామన్నారు.

# విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కష్టాలు

**రాష్ట్రంలో 2 యూనిట్లను మూసివేసిన జెన్‌కో.. యాదాద్రి, కేటీపీపీలలో ఒక్కో యూనిట్..**

- తొలిసారిగా ఉత్పత్తి నిలిపివేత
- చెల్లింపులు సరిగా చేయకపోవడంతో జెన్‌కోకు సరఫరా తగ్గించిన సింగరేణి
- అప్రాధాన్య జాబితాలో చేరుస్తూ నిర్ణయం..
- థర్మల్ కేంద్రాల్లో తగ్గిన బొగ్గు నిల్వలు

హైదరాబాద్, జూన్ 29: తెలంగాణ జెన్‌కో సంచలన నిర్ణయం తీసుకుంది. బొగ్గు కొరత కారణంగా రాష్ట్రంలో రెండు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను మూసివేసింది. యాదాద్రి థ ర్మల్ పవర్ స్టేషన్(వైటీపీఎస్)లో ఒక యూనిట్, కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్(కేటీపీపీ)లో మరో యూనిట్‌లో సోమవారం నుంచి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసింది. ఇలా రెండు యూనిట్లను మూసివేయడం రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి కావడం గమనార్హం. సింగరేణి నుంచి జెన్‌కో యూనిట్లకు బొగ్గు సరఫరా తగ్గిపోవడమే ఇందుకు కారణం. అయితే బొగ్గు సరఫరాకు సంబంధించి చెల్లింపులు సకాలంలో చేయకపోవడంతోనే సింగరేణి సంస్థ సరఫరాను తగ్గించింది. బకాయిలు భారీగా పెరిగిపోవడంతో జెన్‌కోకు బొగ్గు సరఫరాను అప్రాధాన్య జాబితాలో చేర్చింది. 2025 నవంబరు నాటికే సింగరేణికి జెన్‌కో రూ.17,882 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ బకాయిలు రూ.20 వేల కోట్లు దాటాయి. సింగరేణి ఉత్పత్తి చేసిన బొగ్గులో సింహభాగం జెన్‌కోకే సరఫరా చేస్తున్నా.. చెల్లింపులు శూన్యంగా ఉండటంతో వేతనాలకు కూడా ఆ సంస్థ పక్కచూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. దాంతో బొగ్గు సరఫరా తగ్గిపోయి విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు మూతపడే పరిస్థితి తలెత్తింది. నల్లగొండ జిల్లా దామరచర్లలో ఒక్కొక్కటి 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఐదు విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను తెలంగాణ జెన్‌కో నిర్మిస్తోంది. అయితే యూనిట్–1, 2, 3, 4లలో మాత్రమే వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించింది. మరోవైపు యాదాద్రిలో నాలుగు యూనిట్లకుగాను మూడు యూనిట్లు మాత్రమే నడుస్తున్నాయి. ఇందులో ఒక యూనిట్‌ను, కేటీపీపీ(భూపాలపల్లి)లో మరో 500 మెగావాట్ల యూనిట్‌ను బొగ్గు కొరత కారణంగా మూతపెట్టేశారు. వాస్తవానికి యాదాద్రిలో యూనిట్ 3, 5లలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సింగరేణి ఇదివరకే తేల్చిచెప్పింది. ఈ మేరకు సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి జెన్‌కోకు లేఖ కూడా రాశారు. ఇలా రెండు సంస్థల మధ్య వ్యవహారం ముదిరి పాకాన పడింది. జెన్‌కో వద్ద బొగ్గు నిల్వలు తగ్గిపోయాయి. గతేడాది ఇదే సమయానికి 16 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉండగా.. ప్రస్తుతం 5 లక్షల టన్నులు మాత్రమే ఉన్నాయని జెన్‌కో చెబుతోంది. ఇందులో 2.5 లక్షల టన్నులు మాత్రమే థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి వినియోగించుకోగలమని అంటోంది. వాస్తవానికి జెన్‌కోతో ఇంధన ఒప్పందం ప్రకారం జీ–9, 10 రకాల బొగ్గును మాత్రమే అందించాలి. కానీ, థర్మల్ ప్లాంట్‌లకు జీ–15, 16 రకాల బొగ్గు వస్తుందని జెన్‌కో గుర్తించింది. దీని వల్ల ఒక్కో దశలో ఆయిల్‌ను కూడా వినియోగించి విద్యుత్ ఉత్పాదన చేశారు. తాజాగా నిల్వలు లేకపోవడంతో ప్లాంట్లు మూతపెట్టుకునే దిశగా జెన్‌కో అడుగులు పడ్డాయి.

### థర్మల్ కేంద్రాల్లో తగ్గుతున్న నిల్వలు..

రాష్ట్రంలోని థర్మల్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు గణనీయంగా పడిపోయి... రెడ్ క్యాటగిరీలోకి చేరాయి. కోల్‌బెల్ట్‌లో ఉన్న పాల్వంచలోని కేటీపీఎస్‌లో ఐదో, ఆరో దశ యూనిట్లలో, యాదాద్రిలోని థర్మల్ పవర్ ప్లాంట్‌లో కేవలం ఆరు రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నాయి మరోవైపు పాల్వంచలోని కేటీపీఎస్ ఏడో దశ పిట్‌హెడ్ ప్లాంట్ అయినప్పటికీ 9 రోజులకు సరిపడా నిల్వలే ఉన్నాయి. ఇక భూపాలపల్లిలోని కేటీపీపీ రెండు యూనిట్లలో.. 500 మెగావాట్ల యూనిట్‌ను బొగ్గు నిల్వలు లేక మూతపెట్టారు. 600 యూనిట్ల ప్లాంట్‌కు తాడిచర్లలో క్యాప్టివ్ (సొంత) బొగ్గు గని ఉంది. కాగా, మణుగూరులోని భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌లో 8 రోజులకు సరిపడా నిల్వలు మాత్రమే ఉన్నాయి. కోల్‌బెల్ట్‌కు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న యాదాద్రి పవర్ ప్లాంట్ పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. 6 రోజుల్లో నిల్వలన్నీ కరిగిపోనున్నాయి. మానవ వనరుల కొరత, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో లోపాల కారణంగా సరిపడా బొగ్గు ప్లాంట్‌కు అందడం లేదు.

### బొగ్గు ఇచ్చేందుకు కేంద్రం రెడీ..

ఈ వ్యవహారం కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖకు చేరడంతో.. ఛత్తీస్‌గఢ్‌లోని ఎస్ఈసీఎల్(సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్)కు చెందిన కోర్బా నుంచి బొగ్గును షార్ట్ లింకేజి కింద ఇప్పిస్తామని కేంద్రం ఆఫర్ ఇచ్చింది. అయితే సింగరేణికి చెల్లింపులు చేసినా, చేయకపోయినా బొగ్గు లభించే అవకాశాలు ఉండగా, ఎస్ఈసీఎల్‌కు మాత్రం చెల్లింపులు సకాలంలో చేస్తేనే బొగ్గు లభిస్తుంది. అయితే సింగరేణి కన్నా నాణ్యమైన బొగ్గు ఎస్ఈసీఎల్‌లో లభిస్తుంది. చెల్లింపులు సరిగా చేస్తే సింగరేణి బొగ్గు కన్నా ఎస్ఈసీఎల్ బొగ్గే చవకగా దొరుకుతుంది. టన్నుకు దాదాపు రూ.800 కన్నా ఎక్కువే మిగులుతుందని అధికారులు లెక్కలు వేస్తున్నారు.

# నేడు రైతు భరోసా నిధుల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం భావించింది. అయితే, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అక్కడ సభా ప్రాంగణమంతా చిత్తడిగా మారింది. సోమవారం ఉదయం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీర్వాద సభ జరగాల్సిన ప్రాంతాన్ని పరిశీలించారు. సభాస్థలమంతా చిత్తడిగా మారడంతో సభను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. అయితే, సభ వాయిదా పడినప్పటికీ రైతు భరోసా నిధుల పంపిణీ కొనసాగించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో మంగళవారం సాయంత్రం రైతు భరోసా సదస్సును నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో 5000మంది రైతులు పాల్గొననున్నారు.

### నిధుల సర్దుబాటు ఇలా..

రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటిన్నర ఎకరాల సాగు భూమికి రైతు భరోసా పథకంలో భాగంగా పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను సుమారు రూ.9వేల కోట్ల నిధులను ప్రభుత్వం సమకూరుస్తోంది. బహిరంగ మార్కెట్ నుంచి రూ.7 వేల కోట్ల మేరు రుణం తీసుకుంటోంది. మంగళవారం నాటికి ఈ రుణం ప్రభుత్వ ఖజానాలో జమ అయ్యే అవకాశాలున్నాయి. వీటికి మరో రూ.2 వేల కోట్లు జత చేసి.. మొత్తం రూ.9వేల కోట్లతో వానాకాలం రైతుభరోసా పథకాన్ని పూర్తిచేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. తొలి రోజు (జూన్ 30న) రెండు ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉన్న 41.37 లక్షల మంది రైతులకు... ఎకరాకు రూ.6 వేల చొప్పున రూ. 2,482 కోట్లు చెల్లించనున్నారు. వారం, పది రోజుల్లో మిగిలిన రైతులకు నగదు బదిలీ చేయనున్నారు. నిరుడు వానాకాలం సీజన్‌లో 9 రోజుల్లో 9 వేల కోట్ల నగదు బదిలీచేసి ప్రభుత్వం రికార్డు సృష్టించింది. ఈ ఏడాది కూడా అదే



పద్ధతిలో నగదు బదిలీచేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాగా, రైతులు, ప్రజాప్రతినిధుల, అధికారులు... రైతు వేదికల ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తిచేశారు. కాగా, జూలై 6,7 తేదీల్లో వాతావరణం అనుకూలంగా ఉంటే జగన్నాథపురంలో రైతుభరోసా అందుకున్న లక్షలాది మందితో ఆశీర్వాద సభను నిర్వహిస్తామని భట్టి ప్రకటించారు.



## బి ఎల్ ఏ ఫారంను నింపి వివరిస్తూ ఓటర్లు కు సూచన

- డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వెంపటి నరేష్

**కురవి జూన్ 29 (ప్రజా తీర్పు విలేఖరి):**

కురవి మండలం లోని సూధనపల్లి గ్రామంలో బి ఎల్ ఏ ఫారం ను నింపి ఓటర్లు కు పలు సూచనలు చేశారు.ఓటర్ల కు ఫారం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూధనపల్లి గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న, సూదనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గాండ్ల సతీష్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఉల్లోజు ఉపేందర్,కురవి ఆలయ ధర్మకర్త వెంపటి శ్రీను,వార్డు సభ్యులు అడుదల లింగన్న, ఎస్కే షరీఫ్, ఎస్ కే భాష, సందు రవి, మేకల కిరణ్, బొల్లెబోయిన కృష్ణ ,ఇమామ్ తదితరులు గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## సీరోలు మండల కేంద్రంలో వి వో భవనముల శంకుస్థాపన

- ముఖ్య అతిథిగా మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్

**కురవి/ సీరోలు జూన్ 29 (ప్రజా తీర్పు)**

సీరోలు మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 30 లక్షల వ్యయంతో నిర్మాణముకు మంజూరి చేసిన మూడు వి వో భవనముల నిర్మాణంనకు వేద మంత్రోచ్చారణలతో శంకుస్థాపన కార్యక్రమానికి మహబూబాబాద్ జిలా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొని నారికేళ సమర్పించి,భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్టంలో ఉన్న కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాడు.డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రు నాయక్ ఈ ప్రాంత అభివృద్ధి చేయాలని తపనతో సీరోలు కొత్త మండలం అయినప్పటికీ సమృద్ధిగా నిధులు కేటాయిస్తూ సహకరిస్తున్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీరోలు గ్రామ సర్పంచ్,సీరోలు మండల తహాసీల్దార్ పున్నం చందర్,సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి,ఏపియం దుర్గారావు, రామారావు,సీరోలు అభివృద్ధి ప్రదాత ఎడవెల్లి హర్షవర్ధన్ రెడ్డి, శ్రీదేవి, వార్డు సభ్యులు,మండల సమాఖ్య బాధ్యులు, డ్వాక్రా సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## హెల్ప్ డెస్క్ ప్రారంభం మరియు పోలియో చుక్కల కేంద్రం సందర్శన

**గాంధీనగర్,జూన్ 29 (ప్రజా తీర్పు )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నందానగర్‌లో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించే కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) కార్యక్రమంలో పాల్గొని ఓటరు నమోదు మరియు సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని, బీఎల్‌ఓలు అందించే ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సక్రమంగా నింపి సమర్పించాలని కోరారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలీల్ ఖాన్, మాధవి (మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు), మహమ్మద్ పాషా, ఎల్లేష్, కాక, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నీలా గుప్తా, రాజు, మహమ్మద్ గౌస్, మహమ్మద్ మఖసూద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 29(ప్రజాతీర్పు ):**

ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 29.**



అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్స్ సాధికారత శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన "నషా ముక్త్ భారత్" కార్యక్రమాన్ని రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్స్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, నషా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాలను నిలబెట్టేలా ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. "ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది" అనే నిర్లక్ష్య ధోరణే జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని, డ్రగ్స్‌కు అలవాటు పడిన తర్వాత దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమని మంత్రి హెచ్చరించారు. అందువల్ల ప్రతి యువకుడు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కళాశాలలు, విద్యాసంస్థలు లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే జిల్లా పోలీసు యంత్రాంగానికి సమాచారం అందించాలని మంత్రి సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. అనుకోకుండా మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాంటి వారు సంకోచించకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని అన్నారు. యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకుని, క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని పేర్కొంటూ, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి యువకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖకు తెలియజేసి సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ వంటి అవగాహన కార్యక్రమాలు యువతలో చైతన్యం పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. యువత దేశానికి విలువైన ఆస్తి అని, వారు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల స్నేహితులు, వారి ప్రవర్తన, అలవాట్లపై నిరంతరం దృష్టి ఉంచి వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు "నో" చెప్పి, ఇతరులను కూడా చైతన్యవంతులను చేయాలని, సమాజంలో మత్తు రహిత వాతావరణం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం వివిధ శాఖల సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. యువత, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల దుష్పరిణామాలను తెలుసుకుని వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. మత్తు వ్యసనానికి గురైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా వైద్య చికిత్స, కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మత్తు రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. డ్రగ్స్ సరఫరా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా ఉంచి, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందిస్తే వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మత్తు పదార్థాలపై సమాచారాన్ని గోప్యంగా అందించిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని పేర్కొంటూ, మత్తు రహిత జగిత్యాల -- మత్తు రహిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రతి పౌరుడు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, మున్సిపల్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాష్ట్రానికే ఆదర్శంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

- నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు జిల్లాకు గర్వకారణం
- బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 29**

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించడం జిల్లాకు గర్వకారణమని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆయన, సూపరింటెండెంట్ డాక్టర్ డి. శ్రీధర్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని పలు వార్డులను పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు మనుషుల రూపంలో ఉన్న దేవుళ్లని కొనియాడారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు ఆసుపత్రి సిబ్బంది కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించి, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ వైద్యశాలలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, వైద్య రంగ అభివృద్ధికి వైద్యులు, సిబ్బంది సమిష్టి కృషి ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష, జిల్లా ఉపాధ్యక్షుడు కొండి సతీష్, మహిళా కన్వీనర్ సిరవేని స్వప్న, కోమటిపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.



## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్

**మంథని, జూన్-29 (ప్రజాతీర్పు)**

మంథని మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ..మంథనిలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం ప్రమాణాలను పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. మంథనిలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. పర్మిషన్ లేని బుక్ స్టాళ్లలో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారని, ఒక్కో తరగతికి ఒక్కో రేటు నిర్ణయించి తల్లిదండ్రులపై భారం మోపుతున్నారని పేర్కొన్నారు. కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఒక నిర్దిష్ట బుక్ స్టాల్ పేరును సూచించి, అదే బుక్ స్టాల్‌లో మాత్రమే పుస్తకాలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులకు చెబుతున్న పరిస్థితి ఉందన్నారు. కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు పుస్తకాల పేరిట ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నాయని, ఐఐటీ, ఒలింపియాడ్ పుస్తకాల పేరుతో వేల రూపాయలు తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ విధంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై స్థానిక విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థంకాని పరిస్థితి నెలకొందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు కావస్తున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు ఏ ఒక్క బుక్ స్టాల్‌పై గానీ, ప్రైవేట్ పాఠశాలపై గానీ తనిఖీలు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు, పర్మిషన్ లేకుండా బుక్కులు విక్రయిస్తున్న బుక్ స్టాళ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరుణ్, సాయి, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 29.**



ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 98 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన 197 పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ మెమో జారీ చేయబడునని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిగా మారి.. పాఠాలు విని

- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ

**ఎల్లారెడ్డిపేట, జూన్ 29 ప్రజా తీర్పు ప్రతినిధి**



నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చుని పరిశీలిస్తూ.. పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు. పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం పిఏసిఎస్ లో ఘనంగా సహకార వారోత్సవాలు

### సహకార జెండాను ఆవిష్కరించిన అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జూన్ 29**

బయ్యారం స్థానిక మండల కేంద్రంప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారంసహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి సహకార జెండాను ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం రైతులు, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు సిబ్బంది మరియు గ్రామ ప్రజలతో కలిసి సహకార ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సహకార సంఘాల ద్వారా పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తున్నామని, రైతుల అభివృద్ధే సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరదల నివారణ, సహాయక చర్యలపై ముందస్తు సన్నద్ధతకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 29(ప్రజాతీర్పు ):**

నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన నిర్వహించిన వరదల నివారణ, విపత్తు నిర్వహణపై ముందస్తు సన్నద్ధత సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పాల్గొన్నారు. సమావేశంలో గత సంవత్సరాల్లో జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఏర్పడిన పరిస్థితులు, వాగులు, వంకలు పొంగిపొర్లిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఎదురైన ఇబ్బందులు, రహదారులు దెబ్బతిన్న ప్రాంతాలు, ప్రజల తరలింపు, సహాయక చర్యల అమలుపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ, గతంలో వరదల సమయంలో ఎదురైన పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పోలీసు శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసు శాఖ వద్ద డ్రాగన్ లైట్లు (ఐతిఘ్రుశీఅ ాఆఇస్త్రష్ట్రం), రెస్క్యూ ఆపరేషన్ పోల్స్ (=బ్రూూ), లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్‌లు, రెస్క్యూ రోప్స్, మెగాఫోన్లు, సెర్చ్ లైట్లు తదితర రక్షణ సామగ్రిని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అవసరమైతే రెస్క్యూ బోట్లు వినియోగించి వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉంటాయని పేర్కొన్నారు. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో వాటిని దాటేందుకు ఎవరూ ప్రయత్నించవద్దని, గతంలో ప్రమాదాలు జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎవరినీ అనుమతించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత సెల్ఫీల కోసం, ఈత కొట్టేందుకు నీటి ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వరదల సమయంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉండే అవకాశం ఉన్నందున అలాంటి ప్రాంతాలకు వెళ్లరాదని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని సూచించారు. పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, దివ్యాంగులను ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేలా కుటుంబ సభ్యులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, గ్రామపంచాయతీ తదితర శాఖలతో సమన్వయంగా పనిచేసి ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు పోలీసు శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, భారీ వర్షాల సమయంలో అనవసర ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు, వీడియోలు తీసేందుకు వెళ్లవద్దని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల విజ్ఞప్తి చేశారు.

## తిరుమలాపూర్ పిడి ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 29**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తిరుమలపురం పిడి గ్రామంలో ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ సోమవారం రోజున పుస్తకాలు పంపిణీ చేశారు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పించే మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశ అంజలి.గంగాధర్. ఉప సర్పంచ్ ఆంజనేయులు. వార్డ్ మెంబర్లు టీచర్లు తదితరులు పాల్గొన్నారు



## గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 29.**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు.ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

## మాదన్నపేట చెరువు పారకం రైతుల ప్రయోజనార్థం వాగు మరమ్మతులు, విస్తరణ పనులు చేపట్టాలి

### ఆర్డీవోకు ఆబోతు రాజు యాదవ్ వినతి పత్రం

**నర్సంపేట జూన్ 29 ప్రజా తీర్పు**



నర్సంపేట మండలంలోని మా దన్నపేట చెరువు పరిధిలోని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, చెరువు మత్తడి నీరు వెళ్లే వాగుకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, పూడిక తొలగించి అవసరమైన చోట విస్తరణ పనులు నిర్వహించాలని సామాజిక కార్యకర్త, రైతు సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆబోతు రాజు యాదవ్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)ను కోరారు. ఈ మేరకు ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన ఆయన మాట్లాడుతూ, మాదన్నపేట చెరువు పూర్తిగా నిండి మత్తడి పోసే సమయంలో మత్తడి నీరు వెళ్లే వాగును చాలా కాలంగా శుభ్రపరచకపోవడంతో పూడిక పేరుకుపోయి, పొదలు, ముళ్ల చెట్లు పెరిగి నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. దీంతో మత్తడి నీరు సక్రమంగా వెళ్లక రైతుల పంట పొలాలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వాగులో పేరుకుపోయిన పూడికను తొలగించి, మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట విస్తరణ పనులు నిర్వహిస్తే మత్తడి నీరు సాఫీగా ప్రవహించి రైతుల పంట పొలాలు ముంపు నుంచి రక్షణ పొందడంతో పాటు చెరువు పరిసర ప్రాంతాల్లో నీటి పారుదల సమస్య కూడా పరిష్కారమవుతుందని తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆబోతు రాజు యాదవ్ ఆర్డీవోను కోరారు. శాఖపరమైన అనుమతులు ఇస్తే రైతు సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కూడా ఆర్డీవో కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మచ్చిక రాజు గౌడ్, పంజాల రాజు గౌడ్, పుల్లూరు కుమారస్వామి, పెరుమండ్ల రవి, చీరాల గోవర్ధన్‌తో పాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డేలో ప్రజల వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 29(ప్రజాతీర్పు ):**

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రజల నుండి నేరుగా వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలను ఓర్పుతో ఆలకించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీసు అధికారులతో వెంటనే సమీక్షించి, చట్టపరంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెంపొందించే లక్ష్యంతో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా నమోదు చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ప్రతి వినతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను పోలీసు శాఖ దృష్టికి తీసుకురావడం ద్వారా వాటికి త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని పేర్కొంటూ, బాధితులకు సత్వర న్యాయం అందించడమే నిర్మల్ పోలీసుల ప్రధాన కర్తవ్యమని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు.

## కేటీఆర్ చొరవతో స్వగ్రామానికి చేరుకున్న గల్ఫ్ కార్మికుడు నరసయ్య మృతదేహం

**ఎల్లారెడ్డిపేట జూన్ 29 ప్రజా తీర్పు ప్రతినిధి**



ఎల్లారెడ్డిపేట, జూన్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన బతుల నరసయ్య (52) బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశమైన ఒమాన్‌లో కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. అయితే 20 రోజుల క్రితం ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడే మృతి చెందారు. నరసయ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, భారత రాయబార కార్యాలయానికి (ఎంబసీ) లేఖ పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన భారత ఎంబసీ అధికారులు అన్ని ప్రక్రియలను పూర్తి చేసి సోమవారం నాడు నరసయ్య మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ఏర్పాట్లు చేశారు. అలాగే విమానాశ్రయం నుంచి నారాయణపూర్ గ్రామానికి మృతదేహాన్ని తరలించేందుకు కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో అంబులెన్స్ ఖర్చులను కూడా కేటీఆర్ భరించినట్లు స్థానిక నాయకులు తెలిపారు.నరసయ్య మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కేటీఆర్, భారత ఎంబసీ అధికారులు అందించిన సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటును కోల్పోకుండా చూసుకోవాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురు మామిడి జూన్ 29 ప్రజాతీర్పు**

చిగురుమామిడి మండలం , బొమ్మనపల్లి గ్రామంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు ఓటు ను కోల్పోకుండా ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా తప్పకుండా పేరు నమోదు చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఓటరు సరళ ప్రక్రియ పై మంత్రి స్పందిస్తూ....ఈ ఓటర్ల సవరణ ఈ దేశంలో కొత్తగా కాదని,2002 లో కూడా జరిగిందన్నారు.కానీ, ఆనాడు సవరణ జరిగేటప్పుడు ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా తన ఓటు హక్కు అర్హతను కోల్పోవద్దనే ఉద్దేశం కొద్ది ఆనాటి ప్రభుత్వాలు, ఎలక్షన్ కమిషన్స్ ఓటర్ల సవరణ జరిపిందని తెలియజేశారు.ఇప్పుడు ఈ ప్రభుత్వం ఓటర్ల సవరణ పేరుమీద తమకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రక్రియ చేపట్టింది. కాబట్టి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పక్షాన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి పౌరుణ్ణి కోరేది ఏమిటంటే, తప్పకుండా అందరూ తమ రెండు ఫోటోలతో మీ ఇంటికి వచ్చే బీఎల్ఓ లేదా బీఎల్ఏలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చి తప్పకుండా ఓటర్ల సవరణ ప్రక్రియలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు.



ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు కోటి ఓట్లు తటస్థ స్థితిలో ఉన్నాయని,హుస్నాబాద్ నియోజకవర్గంలో 61,000 ఓట్లు తటస్థంగా ఉన్నాయని, బూత్ వారీగా దయచేసి ప్రతి గ్రామ కాంగ్రెస్ కార్యకర్త, పౌరుడు, ప్రజాస్వామ్యాన్ని నమ్మే ప్రతి ఒక్కరు కూడా ఏ ఒక్క ఓటు హక్కు కూడా అర్హత కలిగిన కలిగిన ఓటు మిస్ కాకుండా ఉండే విధంగా అందరూ ఓటు హక్కును కాపాడుకునేటువంటి ప్రయత్నంలో భాగంగా ప్రజాస్వామికంగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో, ప్రతి బూత్ లో అవగాహన కల్పించే కార్యక్రమాల్లో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో దాదాపు నాలుగు మండలాల్లో మరి ఓటర్ల సవరణను పరిశీలించడం జరిగిందన్నారు. తప్పకుండా గ్రామీణ ప్రాంతంలో కొంత ఇబ్బంది లేకపోయినా పట్టణ ప్రాంతాల్లో గాని ఇతరత్రా కొంత ఎక్కడైతే వాళ్లకు వ్యతిరేకంగా ఓట్లు అనుకుంటున్నారో వాటిని తొలగించే ప్రయత్నం జరిగేటువంటి కుట్ర జరుగుతుంది. కాబట్టి ప్రతి ఓటరు తన ఓటు హక్కును సవరణలో ఎగిరిపోకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురు మామిడి తాసిల్దార్ కనకయ్య,ఆర్ ఐ నాగరాజు జిపిఓ లు వివిధ గ్రామాల సర్పంచులు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు

## కరీంనగర్ డైరీ అధ్యక్షుడిగా గుండెకారి మాధవ్ ఎన్నిక

**చిగురుమామిడి జూన్ 29 ప్రజాతీర్పు**



చిగురు మామిడి మండలంలోని సుందరగిరి బంజేరుపల్లి కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆవరణలో సోమవారం రోజున ఎన్నికలు జరిగాయి. ఈ సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను చర్చించిన అనంతరం అధ్యక్షుడిగా 10 వ సారి గుండెకారి మాధవ్, డైరెక్టర్లుగా జంపురి హరీష్, గంధం రాజయ్య లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ... డైరీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి రైతు వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అప్పాల మల్లయ్య, గంధం అశోక్, గుండెకారి రాజు, గంధం నారాయణ, గంధం బక్కయ్య, గంధం అశోక్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు కేంద్ర బిందువు మహిళా సమైక్య భవనం





- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ జిల్లా చిగురు మామిడి జూన్ 29 (ప్రజాతీర్పు)**

చిగురుమామిడి మండలంలో మహిళా సమైక్య భవనం గ్రామ ప్రజల ఐక్యతకు, మహిళల సాధికారతకు, గ్రామాభివృద్ధికి కేంద్ర బిందువు అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ లో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన వివో మహిళా సమైక్య భవనంను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మహిళా సంఘాల సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, శిక్షణ తరగతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కార్యక్రమాలు, గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమావేశాలు ఒకే చోట నిర్వహించుకునే అవకాశం మహిళా సమైక్య భవనం ద్వారా కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం, విద్యా, వైద్యం వంటి అన్ని రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక లక్ష్యంతో ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఓగులాపూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ప్రభుత్వం తన వంతు సహకారాన్ని అందిస్తుందన్నారు. మహిళా సమైక్య భవనం గ్రామ ప్రజల ఐక్యతకు, మహిళల సాధికారతకు, గ్రామ అభివృద్ధికి కేంద్ర బిందువు కావాలని ఆకాంక్షించారు. గ్రామైక్య మహిళా సంఘ భవనం నిర్మాణానికి స్థలం విరాళం ఇచ్చిన దాతలకు మంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. తదుపరి కార్యక్రమాలలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండల కేంద్రంలో రూ. 16 లక్షల అంచనా వ్యయంతో వివో మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఆర్టీవో, ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి తాసిల్దార్ కనకయ్య, ఎంపీడీవో చిగురు మామిడి ఏపీఎం, వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు సంబంధిత అధికారులు భారీగా మహిళలు పాల్గొన్నారు.

### ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన మంత్రి

చిగురు మామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఇంటింటికి కొనసాగుతున్న ఓటరు సవరణ ప్రక్రియ( సర్ )ను మంత్రి పొన్నం పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్ల తో మాట్లాడి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ నమోదు ప్రక్రియ పై ఆరా తీశారు. 2002 మరియు 2025 ఓటర్ జాబితాలను ప్రామాణికంగా తీసుకొని అర్హులైన ప్రతి ఓటర్ కు ఎన్యుమరేషన్ ఫారాలు అందేలాగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకొని అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని చెప్పారు.



## జిల్లా మహిళా సంఘాలను మరింత ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 29(ప్రజాతీర్పు ):**

జిల్లాలోని మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లాలోని మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాల గురించి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన మహిళలందరినీ స్వయం సంఘాలలో చేర్పించి, స్త్రీ నిధి రుణాలను అందించాలన్నారు. రుణాలను అందించి వారు స్వయం ఉపాధి రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న యూనిట్లను నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలని వివరించారు. జిల్లా స్వయం సంఘాలు గత కొద్ది సంవత్సరాలుగా రుణాల మంజూరు, తిరిగి చెల్లింపులో అద్భుత ప్రగతి సాధిస్తున్నాయని కొనియాడారు. రుణాల తిరిగి చెల్లింపు విషయంలో డిజిటల్ పద్ధతులు అవలంబించాలని సూచించారు. డిజిటల్ పద్ధతి ద్వారా రుణ చెల్లింపు సులభతరం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎల్డీఎం రామ్ గోపాల్, శ్రీనిధి ప్రాంతీయ మేనేజర్ అనంత కిషోర్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవిని.ఎంపీఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు.

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) జూన్ 29**

టేకులపల్లి :ఎం.పి డి ఓ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవిని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ సమక్షంలో సర్పంచులను నూతన ఎంపీడీఓ శ్రీదేవిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు శాలువాతోఎంపీడీఓశ్రీదేవిని. ఘనంగాసన్మానించారు గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం, స్థానిక పరిపాలన మరియు ప్రజలకు మెరుగైన సేవల అందింపుపై సర్పంచులకు పలు సూచనలు చేసిన ఎంపీడీఓ శ్రీదేవి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్,ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, పోశాలు,భద్రు,సుధాకర్, నగేష్,సుఖ్య, బన్సీ లాల్, కోటి, శంకర్,తదితరులు పాల్గొన్నారు.



## గంగాదేవిపల్లెలో నూతన అంగన్వాడి భవనం ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూన్ 29**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గంగాదేవిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర వికాసానికి, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రతి చిన్నారికి మెరుగైన విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలు అందేలా కృషి చేస్తోందని పేర్కొన్నారు. నూతన అంగన్వాడి భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులు, మహిళలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మర్డర్ కేసులో నిందితుల అరెస్ట్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 29**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన సందేనావేన చందు తండ్రి బాపు కుటుంబ సభ్యులకు మరియు చందు యొక్క చిన్న తమ్ముడు అయిన సందనవేని రాజేశ్ కు గత కొంతకాలం గా వారి యొక్క పొత్తుల దేవుని ఇంటి వద్ద గల పెరడు భూమి విషయములో గొడవలు జరుగుచున్నవి. గతంలో సందనవేని చందు తన తమ్ముడు రాజేశ్ ను ఎలాగైనా చంపుతా అని బెదిరించినాడు. తేదీ 28.06.2026 నాడు సందనవెన రాజేష్ వారియొక్క పొత్తుల ఇంటి వద్ద ఉన్న ఒక సిమెంట్ పట్టుకుపోగా, అట్టి రేకును ఎందుకు పట్టుకుపోయావని అతని అన్న సందనవెన చందు, వదిన పద్మ, అన్న కొడుకు నవనీక్షిత్ ముగ్గురు కలిసి మద్యాహ్నం అందాజా 0130 గంటల సమయంలో సందనవేని రాజేశ్ తో గొడవ పడి, ఇదే అదునుగా భావించి సందనవేని చందు తన తో తెచ్చుకున్న గొడ్డలితో రాజేశ్ యొక్క మెడ వెనుక భాగంలో గట్టిగా నరకగా వెంటనే రాజేశ్ రక్త గాయాలు అయి కింద పడినాడు. అంతటి తో ఆగకుండా చందు మళ్ళీ 4, 5 సార్లు రాజేశ్ మెడ, వీపు మరియు భుజం లపై నరకగా రాజేశ్ చనిపోయినాడు. ఇట్టి హత్య కి చందు యొక్క కొడుకు నవనీక్షిత్ మరియు భార్య పద్మ లు సహకరించినారు. ఆ తర్వాత చందు మరియు అతని కొడుకు బబ్లూ ఏ నవనిక్షిత్ మరియు భార్య పద్మ లు అక్కడి నుండి పారిపోయినారు. ఈ రోజు మధ్యాహ్నం వారిని పట్టుకొని హత్య కి ఉపయోగించిన గొడ్డలి ని వారి దగ్గరి నుండి జప్తు చేసుకొని నిందితులను రిమాండ్ కు పంపించడం జరిగిందని బెల్లంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ .సిహెచ్,హనోక్ తెలిపారు



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు: డీఆర్వో రాజేశ్వరి**

**(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 29**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కరీంనగర్‌లో ఇంటి స్థలం ఉన్నందున తనకు ఇందిరమ్మ ఇల్లు అక్కడే మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లాకు చెందిన షమిమ్ సుల్తాన దరఖాస్తు చేయగా, దీనిపై పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పీడీ హౌసింగ్ అధికారులకు డీఆర్వో ఆదేశించారు. రామగుండం జై భీమ్‌నగర్‌కు చెందిన గూపాల స్వామి తాను పక్షవాతంతో బాధపడుతున్నానని, ఎంబీఏ పూర్తి చేసిన నేపథ్యంలో ఉపాధి అవకాశాన్ని కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ అంశాన్ని వారధి అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టాలని రాజేశ్వరి సూచించారు. ధర్మారం మండలం మేడారం గ్రామానికి చెందిన సాన కొమురయ్య, ఉద్యోగం చేస్తున్న కుటుంబ సభ్యులు దివ్యాంగుల పెన్షన్, వితంతు పెన్షన్ పొందుతున్నారంటూ ఫిర్యాదు చేయగా, దీనిపై విచారణ జరిపి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీఆర్వో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై వెలుగని సోలార్ లైట్లు ప్రమాదాలకు అడ్డాగా రామంతపూర్

**(వంజరపు) ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జూన్ 29**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం మాసాయిపేట మండలంలోనీ జాతీయ రహదారి 44 పై రామంతవరపురం స్టేజి వద్ద గతంలో హైవే అధికారులు సోలార్ లైట్లు బిగించారు కానీ వాటినీ మెయింటెనెన్స్ చేయడం లేదని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఇవాళ రేపు అని కాలయాపన చేయడం ఒక్క రోజు వచ్చి లైట్లు పునరుద్ధరించడం మర్చారని రామంతపురం సర్పంచ్ సౌందర్య రఘుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగారెడ్డి పల్లి కి వెళ్లే దారి వద్ద డివైడర్, యూటర్న్ ఉండడంతో పాదచారులు అక్కడనుండి రోడ్డు దాటే వలసి వస్తుంది కానీ అక్కడ లైట్లు లేకపోవడంతో వేగంగా వచ్చే వాహనదారులకు పాదచారులు కనిపించకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. గతంలో చూసుకుంటే రామంతపురం క్రాసింగ్ వద్ద యాక్సిడెంట్లు చాలాసార్లు జరిగిన విషయం తెలిసిందే అయినా జిఎంఆర్ అధికారులు స్పందించడం లేదని వాటిని పునరుద్ధరించకపోతే రోడ్డుపై జరిగే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే జిఎంఆర్ యజమాన్యం రోడ్డు సేఫ్టీ అధికారులు స్పందించి వాటిని పునరుద్ధరించాలని లేనిపక్షంలో రామంతపూర్ పంచాయతీ పాలకవర్గం, తో కలసి రోడ్డు దిగ్బంధనం చేస్తామని గ్రామస్తులు, సర్పంచ్,పాలకవర్గం హెచ్చరించారు. ఇక్కడే కాకుండా స్టేషన్ మాసాయిపేట్, బొమ్మారం, చెట్ల తిమ్మాయిపల్లి, అధికారులు రామంతపురం బైపాస్ యూటర్న్ వద్ద వద్ద కూడా సోలార్ లైట్లు బిగించడం వాటిని మెయింటెనెన్స్ చేయలేకపోవడంతో ప్రమాదాలకు అడ్డగా మారింది తక్షణమే స్పందించి వాటిని పునరుద్ధరించాలని వాహనదారులు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు



# రూ.14.40 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

- పెద్దబొంకూరులో హై లెవెల్ వంతెన, నిట్టూరు--కాచాపూర్ బీటీ రోడ్డు ప్రారంభం
- అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు
- ప్రభుత్వ విప్ చింతకుంట
- విజయరమణరావు

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 29**



పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, కోట్లాది రూపాయల నిధులతో గతంలో ఎన్నడూలేని విధంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు గ్రామంలో రూ. 2.40 కోట్లతో నిర్మించిన నూతన హై లెవెల్ వంతెనను, రూ. 12 కోట్ల వ్యయంతో నిట్టూరు నుంచి కాచాపూర్ వరకు నిర్మించిన నూతన బీటీ రోడ్డును స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దబొంకూరు నుంచి కొలనూరు మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజల రవాణా సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని హై లెవెల్ వంతెన నిర్మించినట్లు తెలిపారు. వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ వంతెన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నిట్టూరు నుంచి కాచాపూర్ వరకు రూ. 12 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు మండలాలను అనుసంధానం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. గ్రామాల నుంచి మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రానికి సులభంగా చేరుకునేలా రహదారి వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

### పెద్దపల్లిలో విస్తృత అభివృద్ధి పనులు

పెద్దపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా నూతన బస్ డిపో, బైపాస్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, కొత్త పోలీస్ స్టేషన్లు, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి, అమృత్ పథకం పనులు, హై లెవెల్ వంతెనలు, డబుల్ లైన్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని విజయరమణరావు వెల్లడించారు. గత పాలకులు నిర్లక్ష్యం చేసిన పెద్దపల్లి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. నిట్టూరు నుంచి వెంకటరావుపల్లి మధ్య కూడా త్వరలో వంతెన నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వార్షిక రుణ లక్ష్యాల సాధనకు

# సమన్వయంతో కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 28**




జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. చేతన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జి.ఉపేందర్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ నటరాజ్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను 8 వేల 796 కోట్ల రూపాయల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మార్చ్-2026 వరకు పంట రుణాలకు 2 వేల 541 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వేయి 521 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలకు గాను 922 కోట్ల రూపాయలకు గాను 673 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగానికి 4 వేల 322 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 2 వేయి 673 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1 వేయి 105 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 610 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 8 కోట్ల 42 లక్షల రూపాయలు, గృహనిర్మాణ రుణాల లక్ష్యం 269 కోట్ల రూపాయలకు గాను 67 కోట్ల 53 లక్షల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 5 వేల 936 కోట్ల రూపాయలకు గాను 3 వేల 449 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాల క్రింద 1 వేయి 940 కోట్ల రూపాయలకు గాను 2 వేల 558 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 21 వేల 757 మందికి 248 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ పథకం క్రింద 3 లక్షల 12 వేల 359 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 31 వేల 115 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 3 లక్షల 41 వేల 397 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 42 వేల 194 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా యువతకు శిక్షణ అందించి ఆర్థిక చేయూతతో ప్రోత్సహించాలని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు క్రింద చేపల పెంపకం కొరకు 64 మంది లబ్దిదారులకు, పాడి పశువులకు గాను 308 మంది లబ్దిదారులకు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. స్వయం ప్రాధాన్యత రంగాలలో రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన మహిళలకు టస్సర్ అభివృద్ధిపై అవసరమైన శిక్షణ అందించి ప్రోత్సహించాలని, ఒకే రకమైన వృత్తి కొనసాగించేవారు ఒక క్లస్టర్ గా ఏర్పడి వ్యాపారం చేసినట్లయితే ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. స్త్రీ నిధి రుణాలను ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారూ



## మంచిర్యాల : శ్రీరాంపూర్ లోని గనిపై కార్మిక సంఘాల (జే ఏ సి) ద్వారా సమావేశం

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్)జూన్ 29**

సింగరేణిలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను మార్పు చేసే పేరుతో కార్మిక వర్గాన్ని కట్టడి చేసేందుకు అనేక కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని సింగరేణికి బొగ్గు గనులు రాకుండా అడ్డుపడుతుందని 12వ, వేతన ఒప్పందం జరగకుండా కుట్రలు చేస్తుందని 1974 నుండి 52 సంవత్సరాలుగా ఇప్పటివరకు 11 వేతన ఒప్పందాలు జరిగాయని అలవెన్సులు సేవా రక్షణ సంక్షేమ పథకాలలో అనేక మెరుగైన ఒప్పందాలు కార్మికుల నిరంతర పోరాటాల ద్వారా సాధించుకున్నామని ఇప్పటివరకు వేజ్ బోర్డు లో మెరుగైన వేతనాలు సాధించుకోవడం కోసం అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా కృషి చేయటం వల్లనే ఇవన్నీ సాధ్యపడ్డాయని ప్రతి వేతన కమిటీ ఒప్పందంలో సింగరేణి కార్మికుల పాత్ర కీలకమైందని ఏ వేతన కమిటీ సాధించాలన్న సింగరేణిలో జరిగే పోరాటాల ప్రభావమే ఉండేదని 8 లక్షల మంది బొగ్గు గని కార్మికులు లబ్ధి పొందే వారిని ప్రస్తుతం ఆ సంఖ్య రెండు లక్షల 12 వేలకు పరిమితమైందని ఈ ప్రభావంతో బొగ్గురంగం తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేయబడ్డదని 11వ, వేతన ఒప్పందంలో 19% ఫిట్మెంట్ బెనిఫిట్ సాధించామని నేటి పెరిగిన ధరల దృష్ట్యా జీవన వ్యయం ద్రవ్యోల్బణం అన్ని రకాల నిత్యవసర ధరల పెరుగుదల దృష్ట్యా 12వ, వేతనం ఒప్పందంలో కనీసం 40 శాతం తగ్గకుండా ఒప్పందం జరగాల్సి ఉందని కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా జే బి సి సి ఐ నిర్వహించే సమావేశంలో కార్మిక వర్గానికి సమన్యాయం అందించే విధంగా వేతన ఒప్పందం జరిగేందుకు కృషి చేయాల్సిన సమయం అవసరం ఎంతైనా ఉందని కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన వేతనం ఒప్పందానికి కార్మిక సంఘాల ఐక్యతతో పోరాడాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తొక్కిపెట్టి నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి కార్మిక వర్గానికి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత కార్మిక సంఘాల అన్నింటిపై ఉందని ప్రస్తుత పరిస్థితుల్లో ఐక్య ఉద్యమాలు చేస్తేనే సింగరేణికి నూతన గనులు సాధించడం సాధ్యపడుతుందని కార్మికుల సంఖ్య ఇప్పటికే 39 వేలకు పడిపోయిందని సింగరేణిలో అధికారులు కూడా వారి సమస్యలు పరిష్కారం కాక అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని వీటన్నింటిని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకు జూలై 1న కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని జేఏసీ చేపట్టిందని కార్మికులంతా అధిక సంఖ్యలో ఈ ధర్నా కార్యక్రమానికి తరలి రావలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి జెట్టి శంకర్రావు అధ్యక్షత వహించారు సమావేశంలో బి జెనెక్ ప్రసాద్, వి సీతారామయ్య, రాజారెడ్డి అనిల్ రెడ్డి, సమ్మయ్య, కలవేని శ్యామ్, గరిగే స్వామి, రిక్కుల గోపాల్ మరియు అన్ని కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులు మంచి మార్గంలో నడవాలి.. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- తల్లిదండ్రుల ఆశయాలకు అనుకులంగా ముందుకుసాగాలి..
- చదువులో జగిత్యాల జిల్లాకు పేరు తీసుకురావాలి..
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూన్29**

యువత చదువుకునే సమయంలో డ్రగ్స్ జోలికి పోవద్దని, విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మారక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరైయ్యారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి గారు తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దందాపై ఉక్కు పాదం మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. యువతే దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాలను నిలబెట్టేలా ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. “ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది” అనే నిర్లక్ష్య ధోరణే జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని, డ్రగ్స్‌కు బానిసైన తర్వాత దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమని మంత్రి హెచ్చరించారు. అందువల్ల యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కళాశాలలు, విద్యాసంస్థలు లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మంత్రి కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనుకోకుండా మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాంటి వారు ఎలాంటి సంకోచం లేకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తదితరులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, “నషా ముక్త్ భారత్” పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన ఇరిగేషన్ ఏఈ!

- మట్టి తరలింపు అనుమతి కోసం రూ.2 లక్షలు డిమాండ్.. రంగులతో సహా పట్టుకున్న ఏసీబీ బృందం
- అవినీతిపై ప్రజల్లో ఆగ్రహం.. లంచగొండి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్

**అశ్వారావుపేట, జూన్ 29,(ప్రజా తీర్పు )**



పొలంలోకి మట్టి తరలించేందుకు అనుమతి ఇవ్వాలంటూ ఓ రైతు నుంచి రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసి, అదే మొత్తాన్ని స్వీకరిస్తుండగా ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) కే. శ్రీనివాసరావును ఏసీబీ అధికారులు సోమవారం సాయంత్రం అశ్వారావుపేటలోని ఇరిగేషన్ కార్యాలయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**అసలేం జరిగిందంటే..**

ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వారావుపేట పట్టణంలోని దొంతికుంట చెరువు నుంచి తన పొలంలోకి మట్టి తరలించేందుకు అనుమతి కావాలని ఓ రైతు ఏఈ శ్రీనివాసరావును సంప్రదించాడు. అనుమతి ఇవ్వాలంటే మొదట రూ.4 లక్షలు లంచంగా డిమాండ్ చేసిన అధికారి, రైతు అంత మొత్తం ఇవ్వలేనని చెప్పడంతో చివరకు రూ.2 లక్షలకు ఒప్పుకున్నాడు. దీంతో బాధిత రైతు ఖమ్మం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో సోమవారం సాయంత్రం రైతు ద్వారా రూ.2 లక్షలు ఏఈకి అందజేయించారు. ఏఈ ఆ డబ్బును స్వీకరించి తన డెస్క్‌లో ఉంచుతుండగా, ముందే మాటువేసిన ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన రసాయన పరీక్ష (కలర్ టెస్ట్)లో ఏఈ చేతులు పింక్ రంగులోకి మారడంతో లంచం స్వీకరించినట్లు నిర్ధారణ అయింది. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు.

**అవినీతిపై ప్రజల్లో ఆగ్రహం**

కంచె చేను మేసే సామెతల ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే అవినీతికి పాల్పడటం బాధాకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేయడం సమర్థనీయం కాదని, ఇలాంటి ఘటనలు ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అంటున్నారు. అవినీతికి పాల్పడిన అధికారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పగలు రాత్రి అనే తేడా లేకుండా మట్టి, ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నాయి. మట్టి మాఫియా కోట్ల రూపాయల్లో ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మీడియాలో పలు కథనాలు వచ్చిన కనీసం సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి ఏసీబీ దాడులు వరసగా జరిగితే కొంతమంది అక్రమార్కులను నియంత్రించ వచ్చాని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

**లంచం అడిగితే భయపడొద్దు.. ఏసీబీని ఆశ్రయించండి**

లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ అధికారులు ఎవరైనా ఉంటే భయపడకుండా ఏసీబీని సంప్రదించాలని ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ బాబు సూచించారు. ట్రాప్ కేసులో ఫిర్యాదు చేసిన వారి చట్టబద్ధమైన పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగకుండా ఏసీబీ చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్: 1064 (24 గంటలు అందుబాటులో) ఖమ్మం ఏసీబీ డీఎస్పీ అధికారిక నంబర్: 9154388985. గమనిక: ఈ కేసులో ఏసీబీ అధికారులు నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేశారు. నిందితుడిపై తుది నేర నిర్ధారణ సంబంధిత న్యాయస్థానం విచారణ అనంతరం జరుగుతుంది.



## ఆర్డీవోకు పేరెంట్స్ అసోసియేషన్ ఫిర్యాదు

**వరంగల్, జూన్ 29 (ప్రజా తీర్పు )**

వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ పరిధినిలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బంది గురిచేస్తున్నారు. అధిక ఫీజ్ వసూళ్ల పై నిరసిస్తూ సోమవారం రోజు నర్సంపేట ప్రైవేట్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం అందజేశారు.ఫీజులను అధికంగా పెంచి మధ్యతరగతి కుటుంబల పై ఆర్థిక భారం మోపుతున్నరాని ఆవేదన వ్యక్తపరిచారు.ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల పై సమగ్ర విచారణ జరిపి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐ డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ

**మంథని, జూన్-29 (ప్రజాతీర్పు)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “అన్న - అక్క” మెంటర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఏఐ కృత్రిమ మేధ, డిజిటల్ లెర్నింగ్‌పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ సిహెచ్. పరిశయ్య ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, “అన్న - అక్క” మెంటర్‌షిప్ కార్యక్రమం విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిద్ధం చేస్తుందని తెలిపారు. కళాశాల నోడల్ ఆఫీసర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతలో ఏఐ పాత్ర కీలకమని, ఇది విద్యార్థులలో సృజనాత్మకతను, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని మరియు డిజిటల్ నైపుణ్యాలను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో బీఏ, బీకాం, బీఎస్సీ ఐదో సెమిస్టర్, బీకాం (బిఎఫ్ఎస్ఐ) మూడో సెమిస్టర్ విద్యార్థులు పాల్గొంటున్నారు. రెండు రోజుల శిక్షణ అనంతరం, విద్యార్థులు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌లో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి, 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఫ్యాకల్టీ మెంబర్ ముకుందం, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు రజిత, శేఖర్, బోధనేతర సిబ్బంది దుర్గరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బోరు బావి ప్రారంభం

**కోరుట్ల జూన్ 29 ప్రజాతీర్పు**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బోరు బావిని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్, వెలమ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జువ్వాడి నర్సింగరావు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, క్రీడా రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. నీటి దానం అత్యంత గొప్ప దానమని పేర్కొంటూ, పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, వైస్ చైర్మన్ షాహెద్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోత్స్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, నాయకులు అన్నం అనీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మంథనిలో ఘనంగా వటసావిత్రి పూర్ణిమ వేడుకలు.. సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించిన మహిళలు

**మంథని, జూన్-29 (ప్రజాతీర్పు)**

ప్రతి సంవత్సరం నిజ జ్యేష్ట మాసం శుక్ల పక్షం రోజున శుద్ధ పౌర్ణమి తిథి సందర్భంగా సోమవారం మంథని పట్టణంలోని అన్ని వీధులలో వట సావిత్రి పౌర్ణిమి వేడుకలు మహిళలు ఘనంగా, సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ పండుగ రోజున మహిళలు విష్ణుమూర్తి అవతారమైన మర్రిచెట్టును భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. జేష్ట నక్షత్రంతో చంద్రునితో కూడి ఉండే పర్వదినమును జేష్ఠ పూర్ణిమగా అభివర్ణిస్తారు. సీత యజ్ఞం పేరుతో ఈ పండుగ జరుపుకునే ఆచారం ఉండేదని విష్ణు పురాణంలో వెల్లడించబడింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఈ పర్వదినం రోజున ఎడ్లు, నాగలి, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారు. మర్రి చెట్టుకు 108 దారంతో చుట్టి అలంకరించి పూజిస్తారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. ఈ పౌర్ణమి రోజున పద్మ పురాణ గ్రంథం దానం చేయడం వల్ల అశ్వమేధ యాగ చేసిన ఫలితం దక్కుతుందని శాస్త్రాల్లో వెల్లడించబడింది.



## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన సూరిపల్లి గ్రామ నాయకులు

**నర్సంపేట జూన్ 29 ప్రజా తీర్పు**

ప్రజా ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వం లో మేము సైతం అంటూ కాంగ్రెస్ లోలి లిచేరిక నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామనికి చెందిన వివిధ పార్టీ నాయకులు నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరిన మేకల ఎల్లయ్య. కాట రాజు. గుండా రాజు. పూజారి వెంకన్న. శీలం శ్రీను. పల్లకొండ రవి. పిట్టల శ్రీనివాస్ పిట్టల సందీప్ పిట్టల గణేష్ వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించడంలి జరిగింది ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తకొండ రాజు గునిగంటి శ్రీను పిట్టల కొమ్మాలు లిగోపాల్ సుధాకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 29**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం,గ్రామంలో నివాసం ఉంటున్న అనవేని లక్ష్మణ్ (55), ధర్మారం ఎమ్మార్వో కార్యాలయంలో అటెండర్గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడు గత మూడు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతునికి గల పక్షవాత కారణంగా సరిగా నడవరానందున, అనారోగ్య కారణంగా తీవ్ర మానసిక వేదనకు గురై, జీవితంపై విరక్తి చెందిన ఆయన,రాత్రి సమయం లో గొల్లపెల్లిలోని తన నివాసం వెనుక ఉన్న మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు అనవేని సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపెల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.



## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహా ఐపీఎస్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 29**

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహా ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి గారిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి గారు తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## ఎనిమిది మంది ఏఆర్ కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్స్‌గా ఉద్యోగోన్నతి

- ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయి.
- ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి.
- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 29**

– మిఠాయి పంచి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ గారు. ఆర్ముడ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న నంద కిషోర్, నాగరాజు, షేక్ రఫీ, రమేష్, కె సతీష్, ఎం సతీశ్, క్రాంతి, రవి నాయక్ లు ఎనిమిది మంది ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ గారు కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు

# బంగారు, ద్విచక్ర వాహన నిందితుడి అరెస్ట్

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా) జూన్ 29**




మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చిర్యాల గ్రామంలో వృద్ధ మహిళ మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించిన నిందితుడిని కీసర పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి బంగారు ఆభరణంతో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 26వ తేదీన చిర్యాల గ్రామానికి చెందిన సింగిరెడ్డి మల్లమ్మ ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించిన దుండగుడు ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కీసర పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి, సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను గుర్తించిన పోలీసులు సోమవారం కత్తి అనిల్ కుమార్ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. విచారణలో అప్పుల బాధ కారణంగానే ఈ దోపిడీకి పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి నాలుగు తులాల బంగారు పుస్తెలతాడుతో పాటు నేరానికి ఉపయోగించిన హోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు, ఎస్ఐ అనిల్ కుమార్తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, ఐపీఎస్ అభినందించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు అప్రమత్తంగా పనిచేస్తూ నేరాలను అరికట్టడంలో సమర్థవంతమైన చర్యలు కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.


## ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రత తగ్గింపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

### స్వేరోస్ రాష్ట్ర నాయకులు తీగల శ్రీనివాస్ రావు

**దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 28:**



మాజీ ఐపీఎస్ అధికారి, స్వేరోస్ ఫౌండర్, బహుజన ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కి తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న భద్రతను తగ్గించడం అత్యంత దురదృష్టకరమైన, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన చర్య అని స్వేరోస్ రాష్ట్ర నాయకులు తీగల శ్రీనివాస్ రావు అన్నారు. దేశ రాజ్యాంగం ప్రతి పౌరుడికి భావ ప్రకటన స్వేచ్ఛను, ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును కల్పించిందని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించే నాయకులకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు. అలాంటి బాధ్యతను నిర్వర్తించాల్సిన ప్రభుత్వం, ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడి భద్రతను తగ్గించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని పేర్కొన్నారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గతంలో పోలీసు శాఖలో అత్యున్నత స్థాయిలో సేవలందించడంతో పాటు, గురుకుల విద్యా వ్యవస్థను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని, వేలాది మంది పేద, దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని తీగల శ్రీనివాస్ రావు గుర్తు చేశారు. అనంతరం సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, బహుజన హక్కుల కోసం రాజకీయ, సామాజిక వేదికలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడిగా ప్రజల్లో విశేష ఆదరణ పొందారని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న అనేక ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, పరిపాలనా లోపాలపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను వెల్లడిస్తున్నారని, ఇలాంటి సమయంలో ఆయన భద్రతను తగ్గించడం ప్రజల్లో అనేక అనుమానాలకు దారితీస్తోందని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకుల భద్రత విషయంలో ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. గతంలో ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు భద్రతాపరమైన ముప్పులు ఉన్నాయని, అందుకే ప్రభుత్వం భద్రత కల్పించిందని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితులు పూర్తిగా తొలగిపోయాయని ఎలాంటి అధికారిక సమాచారం లేకుండానే భద్రతను తగ్గించడం సమంజసం కాదన్నారు. ప్రజా నాయకుల ప్రాణాలకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విమర్శలను, ప్రజా ప్రశ్నలను ప్రజాస్వామ్యబద్ధంగా స్వీకరించాలే గానీ, ప్రజా నాయకుల భద్రతను తగ్గించడం ద్వారా పరోక్ష ఒత్తిడి తీసుకురావాలనే భావనకు తావివ్వకూడదని ఆయన సూచించారు. విభిన్న అభిప్రాయాలు ప్రజాస్వామ్యానికి బలమని, వాటిని అణిచివేయడం ద్వారా ప్రజాస్వామ్యం బలహీనపడుతుందని అన్నారు. ప్రజా జీవితంలో ఉన్న ప్రతి నాయకుడి భద్రత విషయంలో ప్రభుత్వం ఒకే విధమైన ప్రమాణాలను పాటించాలని, అధికారంలో ఉన్నవారికి మాత్రమే కాకుండా ప్రతిపక్ష నాయకులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజా హక్కుల కోసం పనిచేసే వ్యక్తులందరికీ సమాన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ప్రశ్నించే గొంతులను రక్షించాల్సిందే తప్ప బలహీనపరచకూడదని తీగల శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు గతంలో ఉన్న భద్రతను తక్షణమే పునరుద్ధరించి, అవసరమైతే మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వేరోస్ కార్యకర్తలు, బహుజన సంఘాలు, సామాజిక సంస్థలు, రాజ్యాంగ పరిరక్షకులు, ప్రజాస్వామ్యవాదులు ఈ అంశంపై ఏకమై స్పందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల కోసం పోరాడే నాయకుల భద్రతను కాపాడటం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని గుర్తు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు.



## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జూన్ 29 ప్రజా తీర్పు**

నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ 10 వ వార్డు సభ్యులు యాసారపు వెంకటమ్మ కుమారస్వామి కుమారుడు రాజశేఖర్– సుమ వివాహవేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ సొసైటీ చైర్మన్ బండా సత్యనారాయణ రెడ్డి,మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి,వాగ్యనాయక్,ఈదునూరి వెంకన్న, బి.ఆర్.ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు,సూరిపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం రజితసురేష్ గౌడ్,మాజీ సర్పంచ్ మారంపల్లి కొమ్మాలు,ఉప సర్పంచ్ గడుదుల రాజశేఖర్ పాల్గొన్నారు.

## వేములవాడ ప్రధాన రహదారిపై వర్షపు నీటి నిల్వ సమస్యకు పరిష్కారానికి చర్యలు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 29**



వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీ వ్యవస్థలోకి సాఫీగా వెళ్లేలా మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. స్థానిక కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్ లతో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్వయంగా పనులను పరిశీలిస్తూ, అధికారులకు అవసరమైన సూచనలు అందించి పనులను దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు డ్రైనేజీ మార్గాలను సరిచేసి, వర్షపు నీరు వేగంగా డ్రైనేజీలోకి వెళ్లేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఏఈ అనన్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేపర్లలోని బంగారం రేటుకు, దుకాణాల్లోని రేటుకు మధ్య తేడా ఎందుకుంటుంది..? అసలు విషయమిదే..



బంగారం, వెండి ధరలు పేపర్లలో ఒకలా ఉంటే.. షోరూమ్‌లు, దుకాణాల్లో మరోలా ఉంటాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. మేకింగ్ ఛార్జీలు, రవాణా ఖర్చుల సంగతి అటు ఉంచితే.. అనేక విషయాలు ప్రభావితం చేస్తాయి. ముడి రూపంలో కొనుగోలు చేసే వస్తువును ఆభరణంగా మార్చడానికి ఖర్చవుతుంది. బంగారం ధరలు తగ్గాయి లేదా పెరిగాయి అనే వార్తలు మనం తరచూ వింటూ ఉంటాం. ఎప్పుడైనా బంగారం కొనుగోలు చేయాలనుకున్నప్పుడు పేపర్లు, వెబ్‌సైట్లలోని ధరలు పరిశీలించి షాపుకు వెళతాం. కానీ షాపుల్లో ధరలు వేరుగా ఉంటాయి. పేపర్లలో వచ్చిన ధరలకు భిన్నంగా ఉంటాయి. దీంతో ధరల్లో మార్పులను గమనించి ఆశ్చర్యపోతుంటారు. అయితే టీవీలో, పేపర్లలో వచ్చే ధరలకు, షాపుల్లోని రిటైల్ ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. వెబ్ సైట్లు, పేపర్లు, టీవీలలో వచ్చేవి కమోడిటీ మార్కెట్లోని ముడి లోహం ధరలను సూచిస్తాయి. కానీ షాపుల్లో, షోరూముల్లో రిటైల్ ధరలు మరోలా ఉంటాయి. ఈ రెండింటి మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఎందుకంటే బంగారు ఆభరణాలుగా మార్చడానికి మేకింగ్ ఛార్జీలు, దుకాణాదారుడి లాభాల మార్జిన్ లాంటివి ఉంటాయి. దీంతో పేపర్లలోని బంగారం ధరలకు, షాపుల్లోని ధరల మధ్య భారీ వ్యత్యాసం ఉంటుంది.

### వెండి ధరల్లో తేడాలు ఎందుకుంటాయి..?

ఇక వెండి ధరల విషయానికొస్తే.. ముడి రూపంలో కొనుగోలు చేసి దానిని వస్తువుల రూపంలో మార్చితే కొంత నష్టం జరుగుతుంది. వెండి వస్తువులను తయారుచేస్తే కటింగ్ సమయంలో కొంత మొత్తం పొడి రూపంలో పోతుంది. దీంతో షాపులవారు తరుగు రూపంలో కొంత శాతం కలిపి ధర ఫిక్స్ చేస్తారు. పేపర్లు, టీవీలు, వెబ్ సైట్లలో 99.9 శాతం ప్యూరిటీ ధరలను పేర్కొంటారు. కానీ షాపుల్లో విక్రయించేవి 92.5 శాతం ప్యూరిటీని మాత్రమే కలిగి ఉంటాయి. వీటిని స్టెర్లింగ్ సిల్వర్ అని పిలుస్తారు. వెండి వస్తువులను తయారుచేశాక ఇతర ఛార్జీలను కలిపిన తర్వాత మార్కెట్ ధరలతో పోలిస్తే షాపుల్లో ధరలు ఎక్కువగా ఉంటాయి. దీంత వెండి నాణ్యతను బట్టి ధరలు మారుతూ ఉంటాయి. వెండిలో 80 శాతం సిల్వర్‌తో పాటు 20 శాతం లోహాలు ఉంటాయి. ఇతర లోహాలను కలపడం వల్ల ధరలు పెరుగుతాయి.

### వెండి వస్తువులపై 3 శాతం జీఎస్టీ

ఇక వెండి వస్తువులపై 3 శాతం జీఎస్టీ ఉంటుంది. దీంతో పేపర్లలో వచ్చిన ధరలతో పోలిస్తే షాపుల్లో ధరలు పెరుగుతూ ఉంటాయి. ఇక షోరూములు, దుకాణాల్లో ధరలు ఎక్కువగా ఉండటానికి మరోక కారణం రవాణా ఛార్జీలు, భద్రతా ఖర్చులు కూడా ఒక కారణం. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధరలు ప్రతీ సెకన్‌ను మారుతూ ఉంటాయి. భారీగా హెచ్చుతగ్గులకు లోనవుతూ ఉంటాయి. లైవ్ ట్రేడింగ్‌లో ధరలు మారుతూ ఉంటాయి. కానీ దేశీయ బులియన్ అసోసియేష్ ప్రతినిధులు ప్రతీ రోజు ఉదయం ఒక ధరను నిర్ణయిస్తారు. దీంతో షాపుల్లో ఈ ధర ఉంటుంది. ఇక వెండిని విదేశాల నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటూ ఉంటారు. ఇక దిగుమతి సుంకం, సెస్ అన్నీ కలుపుకుంటే ధర పెరుగుతుంది.

# అమ్మాయిలకు ఒలింపిక్ బెర్త్

'ఆసియా టాపర్'గా నిలిస్తేనే మెగా గేమ్స్‌కు అబ్బాయిలు

న్యూఢిల్లీ : మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో సెమీఫైనల్ చేరలేకపోయినప్పటికీ భారత్ 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. వందేండ్ల తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్ రీఎంట్రీ ఇస్తున్నవేళ విశ్వక్రీడల కోసం అర్హత నిబంధనలను ఐసీసీ సోమవారం అధికారికంగా ప్రకటించింది. పురుషులు, మహిళల విభాగాల్లో ఆరు చొప్పున జట్లు మాత్రమే ఒలింపిక్స్‌లో పోటీ పడనున్నాయి. పురుషుల విభాగంలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ ఆధారంగా అర్హత కల్పిస్తుండగా, మహిళల్లో ప్రస్తుతం ఇంగ్లండ్‌లో జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ ప్రదర్శన ఆధారంగా స్థానాలను కేటాయించనున్నారు. దీని ప్రకారం టీ20 ప్రపంచకప్‌లో నాలుగు ఖండాల నుంచి అత్యుత్తమ ప్రదర్శన చేసిన భారత్ (ఆసియా), ఆస్ట్రేలియా (ఓషియానియా), సౌతాఫ్రికా (ఆఫ్రికా), ఇంగ్లండ్ (యూరప్) ఇప్పటికే అర్హత సాధించాయి. ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి పురుషుల టీ20 టీమ్ ర్యాంకింగ్స్‌లో టాప్-4లో నిలిచిన జట్లు క్వాలిఫై అవుతాయి. ఈ నిబంధన ప్రకారం టీమిండియా నేరుగా అర్హత సాధించాలంటే 2026ని ఆసియా ఖండంలో టాప్ ర్యాంకర్‌గా ముగించాలి. మరోవైపు ఆతిథ్య దేశంగా ఉన్న అమెరికా పురుషుల, మహిళల జట్లకు ఒలింపిక్స్‌లో నేరుగా ఒక స్థానం లభిస్తుంది. అయితే క్వాలిఫికేషన్ కాలంలో ఆ జట్లు ఐసీసీ ర్యాంకుల్లో టాప్-15లో నిలవాల్సి ఉంటుందని ఐసీసీ స్పష్టం చేసింది.



# బ్రెజిల్ కమాల్.. పోరాడి ఓడిన జపాన్

- కెనడా ముందంజ
- యూస్టాకియో లేట్ గోల్‌తో ప్రిక్వార్టర్స్‌కు

సాకర్ ప్రపంచకప్‌లో ఐదుసార్లు చాంపియన్ బ్రెజిల్ మరోసారి స్థాయికి తగ్గ ప్రదర్శనతో దుమ్మురేపింది. టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగి గ్రూప్ దశలో రెండు విజయాలతో నాకౌట్‌కు చేరిన సాంబా జట్టు.. రౌండ్ ఆఫ్ -32లోనూ సత్తాచాటింది. సోమవారం రాత్రి హోస్టన్ స్టేడియం వేదికగా జపాన్‌తో ఆఖరివరకూ రసవత్తరంగా సాగిన పోరులో 2-1తో ప్రత్యర్థిని చిత్తుచేసి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. బ్రెజిల్ తరఫున కెస్‌మిరో (56వ నిమిషంలో), గాబ్రియెల్ మార్టినెల్లి (90o5 వ) చెరో గోల్ చేయగా జపాన్ నుంచి కైషు సానో (29వ) ఏకైక గోల్ సాధించాడు. తొలి అర్ధభాగంలో జపాన్ అంచనాలకు మించి రాణించి ప్రత్యర్థిని నిలువరించినా సెకండాఫ్‌లో సాంబా టీమ్ రెచ్చిపోయింది. ప్రత్యర్థిపై ఎదురుదాడికి దిగిన ఆ జట్టు కెస్‌మిరో గోల్‌తో స్కోర్లను సమం చేసింది. నిర్ణీత సమయంలో 1-1తో స్కోర్లు సమం కాగా ఇంజురీ టైమ్‌లో బ్రూనో గైమెరియస్ ఇచ్చిన పాస్‌ను గాబ్రియెల్ గోల్ చేసి బ్రెజిల్‌ను ప్రిక్వార్టర్స్ చేర్చాడు.



### కెనడా జోరు

ఫిఫా ప్రపంచకప్‌లో సహ ఆతిథ్య దేశంగా ఉన్న కెనడా తమ జోరు కొనసాగిస్తున్నది. సాకర్ వరల్డ్ కప్ చరిత్రలో తొలిసారి నాకౌట్ దశకు అర్హత సాధించిన ఆ జట్టు.. మరో సంచలన ప్రదర్శనతో సౌతాఫ్రికాను చిత్తుచేసి రౌండ్ ఆఫ్-16కు దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం ఉత్కంఠగా సాగిన పోరులో కెనడా.. 1-0తో సఫారీలను ఓడించి ప్రిక్వార్టర్స్ బెర్తును దక్కించుకుంది. నిర్ణీత సమయంలో ఇరుజట్లూ గోల్స్ చేయడంలో విఫలమవగా ఎక్స్‌ట్రా టైమ్‌లో కెనడా స్టార్ మిడ్‌ఫీల్డర్ స్టీఫెన్ యూస్టాకియో 90o2వ నిమిషంలో గోల్ కొట్టి తన జట్టుకు మరో మరుపురాని విజయాన్ని అందించాడు. ఈ ఓటమితో ఫిఫా చరిత్రలో తొలిసారి నాకౌట్ దశకు చేరిన దక్షిణాఫ్రికా రౌండ్ ఆఫ్ -32లోనే ఇంటిబాట పట్టగా ప్రిక్వార్టర్స్‌లో కెనడా.. నెదర్లాండ్స్, మొరాకో మ్యాచ్‌లో విజేతతో తలపడుతుంది.

### స్టీఫెన్ మ్యాజిక్‌తో..

తొలిసారి నాకౌట్ ఆడుతున్న ఇరుజట్లూ తమ ప్రత్యర్థులను గోల్ చేయకుండా నిలువరించడంలో విజయంతమయ్యాయి. మ్యాచ్‌లో కెనడాతో పోలిస్తే బంతిని ఎక్కువభాగం తమ నియంత్రణలోనే ఉంచుకున్న దక్షిణాఫ్రికా.. గోల్ చేయడంలో మాత్రం విఫలమైంది. అయితే సఫారీల డిఫెన్స్‌ను ఛేదించుకుంటూ కెనడా పలుమార్లు వారి గోల్‌పోస్ట్‌పై దాడులకు దిగింది. కానీ దక్షిణాఫ్రికా గోల్‌కీపర్ రొన్‌వెన్ విలియమ్స్.. కెనడాకు అడ్డుగోడగా నిలిచి ఐదుసార్లు ఆ జట్టుకు నిరాశే మిగిల్చాడు. 75వ నిమిషంలో కెనడా తమ తురుపుముక్క స్టార్ డిఫెండర్ అల్ఫాన్సో డెవిస్‌ను బరిలోకి దించినా అవకాశాలను సృష్టించుకోలేకపోయింది. లాస్ ఏంజెల్స్ స్టేడియంలో 90 నిమిషాల గోల్స్‌లేమితో విసిగిపోయిన అభిమానులకు ఎక్స్‌ట్రా టైమ్‌లో స్టీఫెన్ మ్యాజిక్ చేశాడు. అలిస్టర్ జాన్‌స్టన్ ఇచ్చిన లాంగ్‌పాస్‌ను అందుకున్న అతడు.. బాక్స్ వెలుపలి నుంచి నేరుగా కొట్టిన బంతి గోల్ పోస్ట్‌ను ముద్దాడటంతో కెనడా అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.



## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలి

### మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా )జూన్ 29**

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ మాలతి తో కలిసి అదనపు కలెక్టరు (95) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కివీస్‌దే సిరీస్.. ఓటమితో కెరీర్‌ను ముగించిన స్టోక్స్

రెండున్నరేండ్ల క్రితం భారత్‌కు సొంతగడ్డపై చుక్కలు చూపించి టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన న్యూజిలాండ్.. తాజాగా ఇంగ్లండ్‌నూ వారి స్వదేశంలోనే దెబ్బకొట్టి చరిత్రాత్మక విజయం సాధించింది. ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా సిరీస్ విజేతను నిర్ణయించేందుకు జరిగిన మూడో టెస్టులో కివీస్.. ఆట చివరి రోజు, సోమవారం ఆతిథ్య జట్టును 160 పరుగుల తేడాతో చిత్తుచేసి సిరీస్‌ను 2-1తో దక్కించుకుంది. న్యూజిలాండ్ నిర్దేశించిన 373 పరుగుల ఛేదనలో ఇంగ్లిష్ జట్టు.. 212 పరుగులకే ఆలౌట్ అయింది. దాంతో ఇంగ్లండ్ టెస్టు జట్టు సారథి బెన్ స్టోక్స్ తన కెరీర్‌ను ఓటమితో ముగించాడు.



## పాత్ర కోసం రెడీ అవ్వడానికి రెండు గంటలు పట్టింది.. చాలా నియమనిష్టలతో పని చేశాం : నభా నటేష్

నాగబంధంలో ఇప్పటివరకూ చేయని స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. సినిమా విజువల్ వండర్ లా ఉంటుంది. ఆడియన్స్ ఖచ్చితంగా సర్‌ప్రైజ్ అవుతారని హీరోయిన్ నభా నటేష్ చెప్పుకొచ్చింది. అలాగే నాగబంధం సినిమా గురించి మరిన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది అందాల తార నభా నటేష్.విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఎపిక్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'నాగబంధం -- ది సీక్రెట్ ట్రెజర్'. నిక్ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతిబాబు, మహేష్ మంజ్రేకర్, రిషభ్ సాహ్నీ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూలై 3న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నభా నటేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. నభా నటేష్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఇలాంటి పాత్ర నేను చేయలేదు. ఇందులో నేను పార్వతి పాత్రలో కనిపిస్తాను. తను ఒక వేద విద్యార్థిని. తన పాత్ర ఎమోషనల్‌గా చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. తన కుటుంబం కోసం, ప్రేమ కోసం ఎంతవరకైనా నిలబడే వ్యక్తిత్వం ఆమెది. కథలో నా పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. పార్వతి తీసుకునే ప్రతి నిర్ణయం కథపై ప్రభావం చూపుతుంది. నా పాత్ర చూసి ప్రేక్షకులు తప్పకుండా సర్ప్రైజ్ అవుతారు.



## పెళ్లి మీద తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడానికి కారణం అదే.. హీరోయిన్ షాకింగ్ కామెంట్స్

ఎస్తేర్ నొరోన్హా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కాగా గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. నటి ఎస్తేర్ నొరోన్హా తన వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా ఆమె గత వివాహం మరియు దాని పర్యవసానాలపై తన లోతైన ఆలోచనలను పంచుకున్నారు. ఆమె తన విడాకులను జీవితంలో పశ్చాత్తాపంగా చూడటం లేదని, బదులుగా అది ఒక ముఖ్యమైన గుణపాఠమని స్పష్టం చేశారు. ఒక అధ్యాయం ముగిసినా, కొత్త పాఠాలను నేర్చుకున్నానని ఆమె తెలిపారు. ఎస్తేర్ తనను తాను ఎక్కువగా ఆలోచించే వ్యక్తిగా అభివర్ణించుకుంటూ, అన్ని విషయాల గురించి లోతైన అవగాహన ఉన్నప్పటికీ, తన జీవితంలో కొన్ని సంఘటనలు ఎలా జరిగాయని ఆశ్చర్యపోతానని చెప్పారు. ఎవరూ పరిపూర్ణులు కారని, ప్రతి ఒక్కరికీ బలహీనతలు ఉంటాయని ఆమె గుర్తించారు. కొన్నిసార్లు ఈ బలహీనతలను మనం గుర్తించలేకపోవచ్చని లేదా ప్రేమలో ఉన్నప్పుడు వాటిని పట్టించుకోకపోవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే, తన విషయంలో తాను గుడ్డిగా ప్రేమలో లేనని ఎస్తేర్ చెప్పుకొచ్చింది. భారతీయ సమాజంలో పాతుకుపోయిన మైండ్‌సెట్‌ను ఎస్తేర్ ప్రముఖంగా ప్రస్తావించారు. 25 లేదా 30 ఏళ్లు దాటితే పెళ్లి చేసుకోవాలనే ఒత్తిడి సర్వసాధారణమని, ఈ ఒత్తిడి యువతను తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడానికి పురికొల్పుతుందని ఆమె అన్నారు.



## 350కి పైగా సినిమాలు.. హీరోయిన్‌గా తిరుగులేని స్టార్ డమ్..

ఈ స్టార్ హీరోయిన్ సినీ ప్రస్థానం ఎన్నో మలుపులు, సవాళ్లతో కూడుకున్నది. వివాహితుడైన వ్యక్తిని పెళ్లి చేసుకోవడం నుంచి, భారీ నష్టాలతో ఆమె సొంత నిర్మాణ సంస్థతో నిర్మించిన సినిమా వరకు అనేక ఆర్థిక, వ్యక్తిగత కష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్నారు. తోటి కళాకారులకు ఆమె చూపిన దాతృత్వం, పరోపకారం ఆమెను సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిపాయి. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటి అంజలీదేవి గారిది ఒక అరుదైన వ్యక్తిత్వం, అజేయమైన సంకల్పానికి ప్రతీక. పెదపురంలోని బొమ్మూరు గ్రామంలో అంజనమ్మగా జన్మించిన ఆమె, చిన్నతనం నుంచే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. రాజేశ్వరి, గొల్లభామ వంటి చిత్రాలతో తన నటనకు ప్రాణం పోసిన అంజలీదేవి, ఆ తర్వాత ఎన్నో అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకుల మదిలో నిలిచిపోయారు. అంజలీదేవి వ్యక్తిగత జీవితం కూడా ఎన్నో సవాళ్లతో కూడుకుంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020